# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

సంపుటి : 1 సంచిక : 83 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : బాపట్ల శనివారం 29 నవంబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE :83 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : BAPATLA SAT 29 NOVEMBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur




# అమరావతిలో బ్యాంకుల హబ్..

## 15 ఆర్థిక సంస్థల కార్యాలయాలకు శంకుస్థాపన చేసిన నిర్మల

- కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ చేతుల మీదుగా కార్యక్రమం
- హాజరైన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- రూ.1,328 కోట్ల పెట్టుబడులు, 6,500కు పైగా ఉద్యోగాల అంచనా
- ఎస్బీఐ, ఎల్ఐసీ, నాబార్డ్ వంటి ప్రముఖ సంస్థల రాక

పెన్ పవర్ డెస్క్:రాజధాని అమరావతి నిర్మాణంలో కీలక ముందడుగు పడింది. అమరావతిని ప్రధాన ఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో 15 బ్యాంకులు మరియు బీమా సంస్థల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం ఉదయం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, పొంగూరు నారాయణ హాజరయ్యారు.రాజధానిలోని సీడ్ యాక్సెస్ రహదారి పక్కన ఉన్న సీఆర్డీఏ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద మొదటి బ్లాక్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఆర్థిక సంస్థల ఏర్పాటు ద్వారా రాజధానికి రూ. 1,328 కోట్ల పెట్టుబడులు రానున్నాయని, తద్వారా సుమారు 6,514 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఏపీసీఆర్డీఏ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ చారిత్రక కార్యక్రమంలో రాజధాని రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అమరావతిలో కార్యాలయాలను ఏర్పాటు చేయనున్న వాటిలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎల్ఐసీ, నాబార్డ్, కెనరా బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, ఐడీబీఐ వంటి ప్రముఖ జాతీయ సంస్థలు ఉన్నాయి. ఈ పరిణామంతో రాజధాని అభివృద్ధి పనులు వేగవంతం కానున్నాయని ప్రభుత్వం భావిస్తోంది.




### శంకుస్థాపన జరిగిన సంస్థలు, పెట్టుబడులు, ఉద్యోగాల వివరాలు

1. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్?బీఐ): రూ.300 కోట్ల పెట్టుబడి, 2000 ఉద్యోగాలు
2. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా: రూ.50 కోట్ల పెట్టుబడి, 160 ఉద్యోగాలు
3. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు: రూ.256 కోట్ల పెట్టుబడి, 1000 ఉద్యోగాలు
4. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా: రూ.40 కోట్ల పెట్టుబడి, 300 ఉద్యోగాలు
5. ఏపీ కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ (ఆప్కాబ్): రూ.200 కోట్ల పెట్టుబడి, 400 ఉద్యోగాలు
6. బ్యాంక్ ఆఫ్ ఇండియా: రూ.40 కోట్ల పెట్టుబడి, 200 ఉద్యోగాలు
7. కెనరా బ్యాంక్: రూ.50 కోట్ల పెట్టుబడి, 300 ఉద్యోగాలు
8. బ్యాంక్ ఆఫ్ బరోడా: రూ.60 కోట్ల పెట్టుబడి, 300 ఉద్యోగాలు
9. ఇండియన్ బ్యాంక్: రూ.40 కోట్ల పెట్టుబడి, 105 ఉద్యోగాలు
10. నాబార్డ్: రూ.90 కోట్ల పెట్టుబడి, 160 ఉద్యోగాలు
11. పంజాబ్ నేషనల్ బ్యాంక్: రూ.15 కోట్ల పెట్టుబడి, 150 ఉద్యోగాలు
12. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్: రూ.4 కోట్ల పెట్టుబడి, 65 ఉద్యోగాలు
13. ఐడీబీఐ బ్యాంక్: రూ.50 కోట్ల పెట్టుబడి, 215 ఉద్యోగాలు
14. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ): రూ.22 కోట్ల పెట్టుబడి, 1036 ఉద్యోగాలు
15. న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్: రూ.93 కోట్ల పెట్టుబడి, 150 ఉద్యోగాలు



ఒకేరోజు 15 జాతీయ స్థాయి ఆర్థిక సంస్థల ప్రధాన కార్యాలయాలకు శంకుస్థాపన జరగడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి కేంద్రం రాజధాని అభివృద్ధికి కట్టుబడి ఉందనడానికి ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలిచింది.

## ట్రంప్ కీలక ప్రకటన.. ఆ దేశాల నుంచి అమెరికాకు వలసల బంద్



- వైట్ హౌస్ సమీపంలో కాల్పుల నేపథ్యంలో వలసలపై ట్రంప్ కీలక నిర్ణయం
- 'థర్డ్ వరల్డ్' దేశాల నుంచి వలసలను శాశ్వతంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటన
- బైడెన్ ప్రభుత్వ వలస విధానాలపై తీవ్ర విమర్శలు చేసిన ట్రంప్
- చట్టవిరుద్ధ వలసదారులను దేశం నుంచి పంపివేస్తామని స్పష్టీకరణ

పెన్ పవర్ డెస్క్:అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వలస విధా నంపై సంచలన నిర్ణయం తీసుకున్నారు. వైట్ హౌస్ సమీపంలో ఆఫ్ఘనిస్థాన్‌కు చెందిన

వివరాలు 2లో..

## ఆసియాలో పెరిగిన భారత్ పలుకుబడి..

### అమెరికా, చైనా తర్వాత మనమే



- ఆసియా పవర్ ఇండెక్స్ 2025లో భారత్‌కు మూడో స్థానం
- అగ్రస్థానంలో అమెరికా.. రెండో స్థానంలో చైనా
- 'మేజర్ పవర్' హోదాను అందుకున్న భారత్
- ఆర్థిక, సైనిక సామర్థ్యాలు పెరగడమే ప్రధాన కారణం

పెన్ పవర్ డెస్క్:ఆసియాలో అత్యంత శక్తిమంతమైన దేశాల జాబితాలో భారత్ తన స్థానాన్ని మరింత మెరుగుపరుచుకుంది. ఆస్ట్రేలియాకు చెందిన ప్రఖ్యాత థింక్‌ట్యాంక్ 'లోవీ ఇన్‌స్టిట్యూట్' విడుదల చేసిన 'ఆసియా పవర్ ఇండెక్స్ 2025'లో భారత్

వివరాలు 2లో..

## దేవతల రాజధానిని దెయ్యాలు విధ్వంసం చేయాలని చూశాయి

- 1631రోజులు కొనసాగిన అమరావతి ఉద్యమం ఒక చరిత్ర
- ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ ప్రజా ప్రభుత్వం విధానం
- రాష్ట్రానికి నిర్మలా సీతారామన్ అన్నివిధాలా సహకరిస్తున్నారు
- 15 బ్యాంకు కార్యాలయాల శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి లోకేష్



పెన్ పవర్ డెస్క్: దేవతల రాజధాని, రైతుల త్యాగం అమరావతిని దెయ్యాలు విధ్వంసం చెయ్యాలని చూశాయి. మూడు రాజధానులపేరు తో మూడుముక్కలాట ఆడి ఒక్క ఇటుక పెట్టలేదు. నాటి ముఖ్యమంత్రి ఉండటానికి మాత్రం 700 కోట్ల తో ప్యాలెస్ కట్టుకున్నారు. ఎన్ని కుట్రలు చేసిన జై అమరావతి అన్న నినాదాన్ని ఆపలేకపోయారని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అమరావతిలో 15 జాతీయ బ్యాంకులు, బీమా సంస్థల ప్రధాన కార్యాలయాలకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా

వివరాలు 2లో..


## అభివృద్ధి ప్రజలందరికీ కనిపించేలా కూటమి పాలన



పెన్ పవర్ డెస్క్:బ్యాంకులు, బీమా కంపెనీల శంకుస్థాపన కార్యక్రమానికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హాజరై ప్రసంగించారు. జరుగుతున్న అభివృద్ధి ప్రజలందరికీ కనిపించేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. ఆర్థిక లావాదేవీల కేంద్రంగా అమరావతి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో బ్యాంకుల ప్రధాన కార్యాలయాలకు శంకుస్థాపన చేయటం శుభసూచికమన్నారు.బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాలయాలు ఒకే చోట ఉండటం అరుదు. అది అమరావతి సాధించింది. ఈ కేంద్ర కార్యాలయాలన్నీ ఒకే చోట ఉండటం ఆర్థికంగా అందరికీ ప్రయోజనం కూడా.

వివరాలు 2లో..

## ఉడుపిలో ప్రధాని మోదీ: లక్ష కంఠాలతో భగవద్గీత పఠనం



- కర్ణాటకలోని ఉడుపిలో పర్యటించిన ప్రధాని నరేంద్ర మోదీ
- ప్రసిద్ధ శ్రీకృష్ణ మఠంలో ప్రత్యేక పూజలు
- లక్ష కంఠ భగవద్గీత పఠనం కార్యక్రమంలో పాల్గొన్నారు
- ఉడుపి బీజేపీ సుపరిపాలనకు కర్మభూమి అని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కర్ణాటకలోని ఉడుపిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసిద్ధ శ్రీకృష్ణ మఠాన్ని సందర్శించి, 'లక్ష కంఠ భగవద్గీత పఠనం' కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు నగరంలో నిర్వహించిన భారీ ర్యాలీలో ప్రజలు ఆయనపై పూలవర్షం కురిపించి ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీకృష్ణ మఠానికి చేరుకున్న మోదీకి,

వివరాలు 2లో..

## జనవరి 1... ఏఎంసీ జోన్ మావోయిస్టుల లొంగుబాటుకు ముహూర్తం ఖరారు

- త్రిరాష్ట్ర సరిహద్దులో మావోయిస్టుల సామూహిక లొంగుబాటుకు రంగం సిద్ధం
- జనవరి 1న ఆయుధాలు వదిలేస్తామన్న ఎంఎంసీ జోన్
- ఉత్తమ పునరావాస ప్యాకేజీ ప్రకటించాలని మూడు రాష్ట్రాలకు విజ్ఞప్తి
- ఈ ఏడాది పీఎల్‌జీఏ వారోత్సవాలు రద్దు చేస్తున్నట్లు సంచలన ప్రకటన
- కేడర్ సమన్వయం కోసం ఓపెన్ రేడియో ఫ్రీక్వెన్సీ విడుదల

వివరాలు 2లో..



## అమరావతి రెండో దశకు శ్రీకారం...

### కొత్తగా 20 వేల ఎకరాల సమీకరణకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్



- అమరావతి రెండో దశ భూ సమీకరణకు ఏపీ కేబినెట్ ఆమోదం
- ఏడు గ్రామాల పరిధిలో 16,666 ఎకరాల సేకరణకు నిర్ణయం
- ప్రభుత్వ భూమితో కలిపి మొత్తం 20 వేల ఎకరాలు సమీకరించాలని లక్ష్యం
- అభివృద్ధికి సహకరించాలని, ఐక్యంగా ఉండాలని రైతులకు సీఎం చంద్రబాబు సూచన
- ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకే భూ సమీకరణ అని ప్రభుత్వం వెల్లడి

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో మరో కీలక ముందడుగు పడింది. అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రెండో దశ భూ సమీకరణకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది.

వివరాలు 2లో..



## శ్రీలంకలో దిత్వా తుపాను బీభత్సం... 56 మంది మృతి

- శ్రీలంకను అతలాకుతలం చేస్తున్న 'దిత్వా' తుపాను
- భారీ వర్షాలు, వరదలకు 56 మందికి పైగా మృతి
- తమిళనాడు తీరం వైపు దూసుకొస్తున్న తుపాను
- శ్రీలంకకు సాయం అందించనున్న భారత నౌకాదళం
- ప్రభావిత ప్రాంతాల్లో రెడ్ అలర్ట్ జారీ చేసిన ప్రభుత్వం

పెన్ పవర్ డెస్క్:'దిత్వా' తుపాను శ్రీలంకలో పెను విధ్వంసం సృష్టిస్తోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు, బలమైన గాలుల కారణంగా శుక్రవారం ఉదయం నాటికి మృతు ల సంఖ్య 56కు చేరింది. ఈ తుపాను ప్రస్తుతం ఉత్తర, వాయవ్య దిశగా కదులుతూ తమిళనాడు తీరం వైపు వస్తుండటంతో ఆందోళన వ్యక్తమవుతోంది.గత రెండు రోజులుగా

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# లోకల్ బాడీ పోల్స్

## ఏపీ రాజకీయం మళ్లీ ముదురుతున్న వేడి

రాష్ట్ర రాజకీయ ప్రవాహాన్ని నిర్ణయించనున్న స్థానిక యుద్ధం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. రాష్ట్రం మొత్తం ఆలుమగలు చర్చించేది ఒక్కటేలోకల్ బాడీ పోల్స్ ఎప్పుడు? ఎవరు ముందంజలో? ఎవరి దెబ్బకు ఎవరు నిలబడతారు? ఇటీవల రాష్ట్ర ఎన్నికల సంఘం చేస్తున్న సమీక్షలు, కమిటీ సమావేశాలు, ఫీల్డ్ రిపోర్టులు అన్నీ సూచిస్తున్నదేమిటంటేఏపీ స్థానిక ఎన్నికల కోసం కౌంట్‌డౌన్ మొదలైంది. పంచాయతీ నుండి కార్పొరేషన్ వరకు గడువులు దగ్గర, పోటీ తప్పని పరిస్థితి ప్రస్తుత సర్పంచులు, వార్డ్ సభ్యులు, ఎంసీ సభ్యుల పదవీకాలం వచ్చే ఏడాది ఏప్రిల్ వరకు మాత్రమే ఉండనుంది. అదే సమయంలో మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కౌన్సిలర్లు, కార్పొరేటర్ల పదవీకాలం మార్చి 2026 నాటికి ముగియనుంది. చట్టం ప్రకారం ఐదేళ్ల కాలం ముగియడానికి మూడు నెలలు ముందే ఎన్నికలు జరిగే అవకాశం ఉంటుంది. అందుకే ప్రభుత్వ వర్గాల్లో, ఎన్నికల సంఘం కార్యాలయంలో ఒకే మాట "జనవరి నుంచి పోలింగ్ యంత్రాలు మళ్లీ మోగే అవకాశం ఉంది" కులగణన సంక్లిష్టత %-% ఎన్నికల షెడ్యూల్‌పై ప్రభావం? : అప్పటివరకు కులగణన పూర్తికాలేకపోతే మార్చిలో జరిగే పది తరగతి పరీక్షలు పూర్తయ్యాకే పంచాయతీలతో ప్రారంభించి, తరువాత మున్సిపాలిటీలు, తరువాత జడ్పీటీసీ-ఎంపీటీసీ పోల్స్ జరిపే ఆలోచనలో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇకపోతే, గ్రామాల్లో ఇప్పటికే ఎలక్షన్ హీట్ మొదలైపోయింది. గౌరవాలు, ఆధిపత్యం, నాయకత్వంయిఏ పార్టీకి చెందిన వారైనా ఇప్పుడు సమీకరణలు సరిగ్గా వేసుకోవాల్సిన టైమ్ ఇదే. కూటమి ధీమా %-% "అధికారం ప్రజాభిమానం" హైలైట్ : 2024లో భారీ విజయం సాధించిన కూటమి (టీడీపీ%-%జనసేన%-%బీజేపీ) ఇప్పుడు స్థానిక ఎన్నికలను కూడా స్వింగ్ ఫేజ్లో చూసుకుంటోంది. ప్రజల్లో ప్రభుత్వంపై పాజిటివ్ మూడ్ ఉందని అంచనాలతో, ఈ ఎన్నికలు ప్రభుత్వం బలోపేతం అవ్వడానికి ఒక కీలక అవకాశంగా చూస్తున్నారు. టీడీపీ %-% రాష్ట్రవ్యాప్తంగా జడ్పీ, మున్సిపల్ చైర్మన్, మేయర్ పదవులన్నింటిపై దృష్టి. జనసేన %-% గోదావరి, రాయలసీమ జిల్లాల్లో సీరియస్‌గా గ్రౌండ్‌వర్క్. బీజేపీ %-% బలమైన క్యాడర్ ఉన్న ప్రాంతాల్లో టికెట్లు తీసుకుని గెలవడమే లక్ష్యం. కూటమి అంతర్గతంగా కూడా తమ బలం ఏంటో స్థానిక స్థాయిలో నిరూపించుకునేందుకు ఇది మంచి వేదిక. వైసీపీ %-% ప్రభుత్వం కోల్పోయిన తర్వాత 'వేడి' కాదు%ౌ% 'సైలెన్స్' ఎక్కువ? 2019%-%2024 మధ్య రాష్ట్రాన్ని మొత్తం నీలం రంగులో మార్చిన వైసీపీ ప్రస్తుతం మాత్రం తీవ్రమైన ఆత్మస్థైర్య సంక్షోభం ఎదుర్కొంటోంది. చాలా నియోజకవర్గాల్లో ఇంచార్జులు ఖాళీ ఉన్న నాయకులు చురుకుదనం తగ్గిన పరిస్థితి కార్యకర్తల్లో ఉత్సాహం కనిపించని దశ గతంలో అధికారం అండతో 99% స్థానాలను కైవసం చేసుకున్న వైసీపీ%ౌ% ఇప్పుడు "పోటీ చేసే స్థోమత ఉందా?" అన్న ప్రశ్నే రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చ. జగన్ ఇటీవల మాజీ ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలను పిలిచి క్లాస్ తీసుకోవడం%ౌ% "యాక్టీవ్ కాదు అంటే రీప్లేస్ చేస్తా" అన్న హెచ్చరిక%ౌ% ఇవి అన్నీ కలిసి వైసీపీ లోపల గందరగోళ పరిస్థితిని తెలియజేస్తున్నాయి. పూర్వ వైభవం దూరమై%ౌ% లెక్కలు కూర్చుకుంటున్న వైసీపీ జగన్ స్వంత జిల్లాలో కూడా జడ్పీటీసీ సీట్లు కోల్పోవడం అసెంబ్లీ ఎన్నికల కోల్పోవడం క్యాడర్‌లో నిస్సత్తువ ఇవన్నీ కలిసి ఇప్పుడు వైసీపీకి లోకల్ బాడీ పోల్స్ పెద్ద పరీక్షగా మారాయి. ఏకపక్ష విజయం లక్ష్యంగా పెట్టుకుని నడిచిన పార్టీ%ౌ% ఇప్పుడు కనీసం పోటీ సరైన రీతిలో చేయగలదా అన్న అనుమానం రాజకీయ విశ్లేషకులలో స్పష్టంగా వినిపిస్తోంది. ప్రజాభిప్రాయయిపార్టీల భవిష్యత్ దిశ : స్థానిక ఎన్నికలు అనేవి 'గ్రౌండ్ నిజం'ను బయటపెట్టే అత్యంత కీలక యుద్ధాలు. ఎవరి నాయకత్వం ఇంకా ప్రజల్లో ఉంది? ఎవరి క్యాడర్ బలంగా ఉంది? ఎవరి వర్గపోరు పోరు ఎవరికి రావచ్చు? ఈ ఎన్నికలు మాత్రమే చెప్పగలవు. చివరిగా విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం ఆంధ్రప్రదేశ్ త్వరలో మరో రాజకీయ మార్పు దశలోకి అడుగుపెట్టబోతోంది. స్థానిక సంస్థల ఎన్నికలు కేవలం గ్రామస్థాయి పోరు కాదు ఇవి 2029 సాధారణ ఎన్నికల బాటను నిర్ణయించే తొలి పరీక్ష. కూటమి పటిష్ఠంగా ముందుకెళ్తుందా? వైసీపీ మళ్లీ లేచి నిలబడుతుందా? జనసేన%-%బీజేపీ ఎలా ప్రదర్శిస్తాయి? ఇది కేవలం ఓటు సమరం కాదు రాష్ట్ర రాజకీయ పటాన్ని మార్చే యుద్ధం. ప్రజలు ఎవరిని నమ్ముతారు? ఎవరిని తిరస్కరిస్తారు? దానికి సమాధానం రానున్న 4 నెలలలోనే రాబోతోంది.

# అమరావతి రెండో దశకు శ్రీకారం...

## కొత్తగా 20 వేల ఎకరాల సమీకరణకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్

- మొదటి పేజి తరువాయి

శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఏడు గ్రామాల పరిధిలో 16,666 ఎకరాల భూమిని ల్యాండ్ పూలింగ్ ద్వారా సమీకరించేందుకు సీఆర్డీఏకు అనుమతి ఇస్తూ మంత్రివర్గం తీర్మానించింది. ప్రభుత్వ భూమితో కలిపి మొత్తంగా 20 వేల ఎకరాలకు పైగా భూమిని సమీకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ పెట్టుబడులు ఆకర్షించాలన్నా, ఎయిర్‌పోర్టు, స్పోర్ట్స్ సిటీ, రైల్వే స్టేషన్ వంటి భారీ మౌలిక సదుపాయాలు నిర్మించాలన్నా భూమి అత్యవసరం అని ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారమే స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే, కేబినెట్ సమావేశంలో రెండో దశ భూ సమీకరణ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో భూసేకరణ చేపట్టబోయే గ్రామాలను కూడా పరిశీలించినట్లు సమాచారం. హరిశ్చంద్రపురం, వైకుంఠపురం, ఎండ్రాయి, కర్లపూడి, వడ్డమాను, పెదమద్దూరు, పెదపరిమి గ్రామాలను అధికారులు ప్రతిపాదించారు. ఆయా గ్రామాల్లో భూ లభ్యత, రికార్డులు, యాజమాన్య వివరాలపై అధికారులు సమర్పించిన నివేదికలను కేబినెట్ పరిశీలించింది. అధికారిక వర్గాల సమాచారం ప్రకారం, వైకుంఠపురంలో 3,361 ఎకరాలు, పెదపరిమిలో 6,513 ఎకరాలు, కర్లపూడిలో 2,944 ఎకరాలు, హరిశ్చంద్రపురంలో 2,418 ఎకరాలు, ఎండ్రాయిలో 2,166 ఎకరాలు, వడ్డమానులో 1,913 ఎకరాలు, పెదమద్దూరులో 1,145 ఎకరాలు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ 16,666 ఎకరాలతో పాటు ప్రభుత్వ, అసైన్డ్ భూములను కలిపి మొత్తం 20,494 ఎకరాలు సేకరించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇప్పటికే మొదటి విడతలో రైతుల నుంచి సుమారు 34,000 ఎకరాలను ప్రభుత్వం సమీకరించింది. తాజాగా రెండో విడతలో మరో 20,000 ఎకరాలు సేకరించనున్నారు. వీటికి అదనంగా, సుమారు 16,000 ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా సీఆర్డీఏకు అప్పగించనున్నారు. దీంతో రాజధాని నిర్మాణం కోసం మొత్తం దాదాపు 70,000 ఎకరాల భూమి అందుబాటులోకి రానుంది.

### రైతులు సహకరించాలి: సీఎం చంద్రబాబు

ఈ నేపథ్యంలోనే గురువారం సచివాలయంలో రాజధాని రైతులతో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. సుమారు రెండున్నర గంటల పాటు సాగిన ఈ భేటీలో, రాజధాని అభివృద్ధికి రైతులు సంపూర్ణంగా సహకరించాలని కోరారు. రైతుల సహకారం లేకపోతే అమరావతి కేవలం ఒక మున్సిపాలిటీగా మిగిలిపోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్గత విభేదాలు, అనవసరమైన జేఏసీలతో సమస్యలు సృష్టించవద్దని, ప్రతి చిన్న విషయానికీ సోషల్ మీడియాలో చర్చ చేయొద్దని సున్నితంగా హెచ్చరించారు. రైతులంతా కలిసికట్టుగా ఒకే 'అమరావతి అభివృద్ధి కమిటీ'గా ఏర్పడి రాజధాని నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కేబినెట్ నిర్ణయంతో రెండో విడత ల్యాండ్ పూలింగ్ నోటిఫికేషన్ త్వరలోనే విడుదలయ్యే అవకాశం ఉంది.

# జనవరి 1... ఏఎంసీ జోన్ మావోయిస్టుల లొంగుబాటుకు ముహూర్తం ఖరారు

మావోయిస్టు ఉద్యమం పతనానికి అద్దం పట్టేలా సంచలన పరిణామం చోటుచేసుకుంది. మహారాష్ట్ర-మధ్యప్రదేశ్-ఛత్తీస్‌గఢ్ (ఎంఎంసీ) స్పెషల్ జోనల్ కమిటీ 2026 జనవరి 1న మూకుమ్మడిగా ఆయుధాలు వదిలేసి జనజీవన స్రవంతిలో కలుస్తామని అధికారికంగా ప్రకటించింది. ఇది త్రిరాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో మావోయిస్టు ఉద్యమం దాదాపుగా కుప్పకూలిపోయిందనడానికి స్పష్టమైన సంకేతంగా నిలుస్తోంది.
ఈ మేరకు ఎంఎంసీ జోన్ అధికార ప్రతినిధి 'అనంత్' పేరుతో ఒక పత్రికా ప్రకటనతో పాటు ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రులకు వేర్వేరుగా లేఖలు విడుదలయ్యాయి. తాము లొంగిపోవడం లేదని, "పునరావాస మార్గాన్ని" ఎంచుకుంటున్నామని ఆ లేఖలో స్పష్టం చేశారు. తమపై యాంటీ-నక్సల్ ఆపరేషన్లను తక్షణమే నిలిపివేయాలని, సాధ్యమైనంత ఉత్తమ పునరావాస ప్యాకేజీని ప్రకటించి, తమకు సురక్షిత మార్గాన్ని కల్పించాలని మూడు రాష్ట్ర ప్రభుత్వాలను వారు కోరారు. ఏ ప్రభుత్వం ఆకర్షణీయమైన ప్యాకేజీ, గౌరవం ఇస్తుందో ఆ ప్రభుత్వంతోనే కలిసి నడుస్తామని అనంత్ తేల్చిచెప్పారు. ఈ ఏడాది జరగాల్సిన వార్షిక పీఎల్‌జీఏ వారోత్సవాలను రద్దు చేస్తున్నట్టు ప్రకటించడం గమనార్హం. కేడర్ ఎవరూ వ్యక్తిగతంగా లొంగిపోవద్దని, అందరూ సామూహికంగా జనవరి 1 వరకు ఆగాలని విజ్ఞప్తి చేశారు. సాయుధ పోరాటానికి ఇది సరైన సమయం కానందుకే ఈ వ్యూహాత్మక నిర్ణయం తీసుకుంటున్నామని, ఇది సిద్ధాంతాన్ని మోసం చేయడం కాదని అనంత్ వివరించారు. వివిధ ప్రాంతాల్లో ఉన్న కేడర్‌తో సమన్వయం కోసం ఒక ఓపెన్ బాఫెంగ్ రేడియో ఫ్రీక్వెన్సీ నంబర్‌ను కూడా విడుదల చేశారు. డిసెంబర్ 2025 నెల మొత్తం, జనవరి 1న ఉదయం 11 గంటల నుంచి 11.15 గంటల మధ్య ప్రతి ఒక్కరూ ఈ ఫ్రీక్వెన్సీ ద్వారా సంప్రదింపులు జరపాలని ఆదేశించారు.
"మనం చాలా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నాం. కామ్రేడ్స్ అందరూ ధైర్యం కోల్పోవద్దు. మనం అందరం కలిసి జనవరి 1న పునరావాస మార్గంలో నడుద్దాం" అని పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఈ లేఖలు అందిన విషయాన్ని మూడు రాష్ట్రాల ఉన్నత భద్రతాధికారులు ధృవీకరించారు. భద్రతా బలగాల నిరంతర ఆపరేషన్లు, 2025లో పెద్ద ఎత్తున లొంగుబాట్లతో మావోయిస్టుల నైతిక స్థైర్యం దెబ్బతిన్నదనడానికి ఈ ప్రకటన బలమైన నిదర్శనమని అధికారులు తెలిపారు. ఈ లేఖపై ప్రభుత్వాలు అధ్యయనం చేస్తున్నాయని, త్వరలోనే సమన్వయంతో కూడిన స్పందన వెలువడే అవకాశం ఉందని సమాచారం. ఇటీవల పలువురు సీనియర్ నేతలు లొంగిపోవడం లేదా ఎన్‌కౌంటర్లలో మరణించడంతో ఎంఎంసీ జోన్ తీవ్రంగా బలహీనపడిన విషయం తెలిసిందే.

# ఉడుపిలో ప్రధాని మోదీ: లక్ష కంఠాలతో భగవద్గీత పఠనం

- మొదటి పేజి తరువాయి

జగద్గురు శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ స్వాగతం పలికి సత్కరించారు. విద్యార్థులు, సన్యాసులు, పండితులు, వివిధ రంగాల పౌరులతో కలిసి లక్ష మంది ఏకకాలంలో భగవద్గీతను పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాని కూడా పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, ఉడుపి తనకు చాలా ప్రత్యేకమైన ప్రదేశమని అన్నారు. జనసంఘ్, భారతీయ జనతా పార్టీల సుపరిపాలన నమూనాకు ఉడుపి ఒక కర్మభూమి అని అభివర్ణించారు. 1968లోనే ఇక్కడి ప్రజలు జనసంఘ్ తరఫున వీఎస్ ఆచార్యను మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎన్నుకొని సుపరిపాలనకు పునాది వేశారని ఆయన గుర్తు చేసుకున్నారు. పర్యటనలో భాగంగా, కార్యక్రమానికి హాజరైన చిన్నారులు గీసిన చిత్రాలను వారి దగ్గర నుంచి సేకరించాలని ప్రధాని తన భద్రతా సిబ్బందిని కోరడం ప్రత్యేకంగా నిలిచింది.

# అభివృద్ధి ప్రజలందరికీ కనిపించేలా కూటమి పాలన

- మొదటి పేజి తరువాయి

రూ.1334 కోట్ల వ్యయంతో ఈ ప్రధాన కార్యాలయాలు ఏర్పాటవుతున్నాయి. బ్యాంకులు వేస్తున్న ఈ పునాదులు అమరావతి ఆర్థిక భవిష్యత్ నిర్మాణానికి కీలకం. సీఎం చంద్రబాబుపై ఉన్న విశ్వాసంతో రైతులు రాజధాని కోసం భూములు ఇచ్చారు. అమరావతి పునర్నిర్మాణం కోసం, పోలవరం కోసం, స్టీల్ ప్లాంట్ కోసం నిధులు ఇచ్చి సహకరించిన కేంద్రానికి ధన్యవాదాలు. ఆంధ్రప్రదేశ్ ను అడుగడుగునా ఆదుకుంటున్న ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రికి ధన్యవాదాలని అన్నారు.

# ట్రంప్ కీలక ప్రకటన.. ఆ దేశాల నుంచి అమెరికాకు వలసల బంద్

- మొదటి పేజి తరువాయి

ఓ వలసదారుడు ఇద్దరు నేషనల్ గార్డ్ సభ్యులపై కాల్పులు జరిపిన ఘటన నేపథ్యంలో.. మూడవ ప్రపంచ దేశాల (అభివృద్ధి పరంగా వెనుకబడిన పేద దేశాలను గతంలో అలా పిలిచేవారు) నుంచి వలసలను శాశ్వతంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన ఓ నేషనల్ గార్డ్ చికిత్స పొందుతూ చనిపోయారు. మరోకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇక, తాజాగా ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ఉద్యోగాలు, విద్య, ఆశ్రయం కోసం అమెరికాకు వెళ్లే లక్షలాది మందిపై తీవ్ర ప్రభావం పడనుంది. ట్రూత్ సోషల్ వేదికగా ఆయన ఈ వివరాలను పంచుకున్నారు. అమెరికా సాంకేతికంగా పురోగతి సాధించినప్పటికీ, ప్రస్తుత వలస విధానం దేశ ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బతీసిందని ఆరోపించారు. "అమెరికా వ్యవస్థ పూర్తిగా కోలుకోవడానికి మూడవ ప్రపంచ దేశాల నుంచి వలసలను శాశ్వతంగా నిలిపివేస్తాను. బైడెన్ హయాంలో అక్రమంగా దేశంలోకి వచ్చిన లక్షలాది మంది అనుమతులను రద్దు చేస్తాను. అమెరికాకు ఆస్తిగా కాకుండా భారంగా మారిన వారిని, మన దేశాన్ని ప్రేమించలేని వారిని తొలగిస్తాను" అని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.
అంతేకాకుండా దేశ పౌరులు కానివారికి అన్ని రకాల ఫెడరల్ ప్రయోజనాలు, సబ్సిడీలను రద్దు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వాలపై ఆధారపడేవారిని, దేశ భద్రతకు ముప్పుగా మారేవారిని, పాశ్చాత్య నాగరికతకు అనుకూలంగా లేనివారిని దేశం విడిచి పంపిస్తామని హెచ్చరించారు. "ఈ పరిస్థితిని 'రివర్స్ మైగ్రేషన్' ద్వారానే సరిదిద్దగలం" అని ఆయన అభిప్రాయపడ్డారు. కాగా, అమెరికా వలసలను నిలిపివేసిన దేశాల జాబితాలో ఆఫ్రికా, ఆసియా, దక్షిణ అమెరికా ఖండాలకు చెందిన దేశాలు ఉన్నాయి. ఈ జాబితాలో ఆఫ్ఘనిస్థాన్, మయన్మార్, ఇరాన్, క్యూబా, వెనెజులా, యెమెన్ వంటి దేశాలు ఉండటం గమనార్హం.
వలసలను నిలిపివేసిన 'థర్డ్ వరల్డ్' దేశాల జాబితా ఇదే..
ఆఫ్ఘనిస్థాన్, మయన్మార్, బురుండి, చాద్, రిపబ్లిక్ ఆఫ్ కాంగో, క్యూబా, ఈక్వటోరియల్ గినియా, ఎరిట్రియా, హైతీ, ఇరాన్, లావోస్, లిబియా, సియెర్రా లియోన్, సోమాలియా, సూడాన్, టోగో, తుర్క్‌మెనిస్థాన్, వెనెజూలా, యెమెన్.

# శ్రీలంకలో దిత్వా తుపాను బీభత్సం... 56 మంది మృతి

- మొదటి పేజి తరువాయి

కురుస్తున్న కుండపోత వర్షాలతో శ్రీలంక అతలాకుతలమవుతోంది. దేశంలోని 25 జిల్లాలకు గాను 20 జిల్లాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయని, ద్వీపవ్యాప్తంగా రెడ్ అలర్ట్ ప్రకటించామని విపత్తు నిర్వహణ కేంద్రం తెలిపింది. సుమారు 12,000 కుటుంబాలకు చెందిన 43,000 మందికి పైగా ప్రజలు ప్రత్యక్షంగా ప్రభావితమయ్యారు. తూర్పు తీరంలోని అంపారా, బట్టికలోవా, ట్రింకోమలీతో పాటు సెంట్రల్ ప్రావిన్స్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన క్యాండీ, నువారా ఏలియాలో పరిస్థితి తీవ్రంగా ఉంది. అనేక ప్రాంతాలు నీట మునగడంతో రోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. కొండ ప్రాంతాల్లో రవాణా స్తంభించిపోయింది. కార్లు నీటిలో కొట్టుకుపోవడం, ఇళ్ల పైకప్పులపైకి ఎక్కి ప్రజలు ప్రాణాలు కాపాడుకుంటున్న దృశ్యాలు సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి. ఈ విపత్కర పరిస్థితుల నేపథ్యంలో శ్రీలంక ప్రభుత్వం పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు శుక్రవారం సెలవు ప్రకటించింది. అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే గురువారం అత్యవసర సమావేశం నిర్వహించి, సహాయక చర్యల్లో పాల్గొనాలని ఎంపీలకు సూచించారు. మృతుల కుటుంబాలకు 10 లక్షల శ్రీలంక రూపాయల (సుమారు రూ. 2.9 లక్షలు) పరిహారం ప్రకటించారు. మరోవైపు, శ్రీలంక అభ్యర్థన మేరకు సహాయక చర్యల కోసం కొలంబోలో ఉన్న ఐఎన్ఎస్ విక్రాంత్ నుంచి హెలికాప్టర్లను పంపేందుకు భారత్ అంగీకరించింది.

# ఆసియాలో పెరిగిన భారత్ పలుకుబడి.. అమెరికా, చైనా తర్వాత మనమే

- మొదటి పేజి తరువాయి

మూడో ర్యాంకును కైవసం చేసుకుంది. ఈ జాబితాలో అమెరికా అగ్రస్థానంలో నిలవగా, చైనా రెండో స్థానంలో ఉంది.
ఆసియాలోని 27 దేశాలు, ప్రాంతాల సమగ్ర శక్తిసామర్థ్యాలను అంచనా వేస్తూ లోవీ ఇన్‌స్టిట్యూట్ ఏటా ఈ నివేదికను విడుదల చేస్తుంది. సైనిక సామర్థ్యం, ఆర్థిక సంబంధాలు, దౌత్యపరమైన పలుకుబడి, సాంస్కృతిక ప్రభావం వంటి 8 అంశాల పరిధిలోని 131 సూచికల ఆధారంగా ఈ ర్యాంకింగ్‌లను కేటాయించారు. ఈ ఏడాది భారత్ 40 పాయింట్ల స్కోరుతో తన ర్యాంకును పదిలం చేసుకోవడమే కాకుండా, తొలిసారిగా 'మేజర్ పవర్' హోదాను అందుకుంది. కరోనా మహమ్మారి తర్వాత బలమైన ఆర్థిక పునరుజ్జీవనం, పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ప్రాబల్యం, సైనిక సామర్థ్యం మెరుగుపడటం వంటి కారణాలతో భారత్ శక్తి పెరిగిందని లోవీ ఇన్‌స్టిట్యూట్ తన నివేదికలో పేర్కొంది.
ఇతర దేశాలతో పోలిస్తే భారత్ ముందున్నప్పటికీ, చైనాతో మాత్రం ఇంకా చాలా వ్యత్యాసం ఉందని నివేదిక స్పష్టం చేసింది. ఈ జాబితాలో 81.7 స్కోరుతో అమెరికా తిరుగులేని ఆధిపత్యాన్ని కొనసాగిస్తుండగా, 73.7 స్కోరుతో చైనా రెండో స్థానంలో నిలిచి అమెరికాతో అంతరాన్ని తగ్గించుకుంటోంది. మరోవైపు 2019 తర్వాత రష్యా తన శక్తిని తిరిగి పుంజుకోవడం ఈ నివేదికలో ఒక ముఖ్యమైన అంశంగా నిలిచింది. జపాన్ శక్తి నిలకడగా ఉండగా, ఆగ్నేయాసియా దేశాలు స్వల్ప మెరుగుదలను కనబరిచాయి.

# దేవతల రాజధానిని దెయ్యాలు విధ్వంసం చేయాలని చూశాయి

- మొదటి పేజి తరువాయి

సీతారామన్ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉద్దండరాయు నిపాలెంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి నారా లోకేష్ మా ట్లాడుతూ... చిన్న పిల్లాడి నుండి 80ఏళ్ల వృద్దుల వరకు జై అమరావతి అంటూ జెండా పట్టారు. జై అమరావతి అన్నందుకు రైతులకు సంకెళ్లు వేశారు, మహిళా రైతులను పోలీసులతో బూటుకాళ్లతో తన్నించారు. 1631 రోజులు జరిగిన అమరావతి ఉద్యమం ఒక చరిత్ర. 270 మంది రైతులు చనిపోయారు, 3 వేల మంది రైతులపై కేసులు పెట్టారు. ఆపేస్తే అగిపోవడానికి అది ఎవరి ఇంట్లో స్విచ్ కాదు, అమరావతికి శంకుస్థాపన చేసింది గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ గారు. ముఖ్యమంత్రి గారు అడిగిన వెంటనే ప్రధాని మోడీజీ అమరావతి నిర్మాణానికి 15 వేల కోట్లు ఇవ్వడానికి అంగీకరించారు. ఇప్పుడు మంత్రి నారాయణ అధ్వర్యంలో అమరావతి పనులు జెట్ స్పీడ్ తో జరుగుతున్నాయి.
ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ

**ప్రజా ప్రభుత్వం విధానం.**

స్త్రీ శక్తి అంటే నాకు మొదటి గుర్తు వచ్చే మొదటి పేరు నిర్మలా సేతారామన్. ఇప్పుడు ఆవిడ ఎంత ప్రశాంతంగా ఉన్నారో.. పార్లమెంట్ లో పూర్తి భిన్నంగా ప్రతిపక్ష నాయకులకు చుక్కలు చూపిస్తారు. మహిళలు ఎలా ఉండాలో ఆమెను చూస్తే అర్థమవుతుంది. ఆవిడ రికార్డులు ఎవరు బద్దలు కొట్టలేరు. ప్రపంచం లో అనేక మంది మహిళలు ఆర్దికశాఖ మంత్రులుగా ఉన్నారు. కానీ మన నిర్మలా సేతారామన్ గారు అందరి రికార్డులు బద్దలు కొట్టారు. వరుసగా 8 కేంద్ర బడ్జెట్లు ప్రవేశపెట్టారు. ఆవిడ జీవితం మనకి ఒకపాఠం. లండన్ లో హెబిటేట్ అనే ఒక గృహాలంకరణ దుకాణంలో ఆమె ప్రొఫెషనల్ కెరీర్ ప్రారంభించారు. 2008 లో బిజెపిలో చేరి అధికార ప్రతినిధి గా రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి అయ్యారు, ఆ తర్వాత కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అయ్యారు. ఫోర్బ్స్ మ్యాగజైన్ ప్రపంచంలోని 100 మంది అత్యంత శక్తివంతమైన మహిళల జాబితా ప్రకటిస్తుంది. అందులో మన నిర్మలా సేతారామన్ వరుసగా 6 సార్లు శక్తివంతమైన మహిళలు గా నిలబడ్డారు. ఎంత ఎదిగినా సింపుల్ గా ఉండటం మేడమ్ ను చూసి నేర్చుకున్నాను. చేనేత చీరల్ని ప్రమోట్ చేస్తారు. అనేకసార్లు మంగళగిరి చీరలు కూడా ప్రమోట్ చేశారు. అందుకు మేడమ్ కి మంగళగిరి చేనేతల తరపున ప్రత్యేక ధన్యవాదాలు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే జిఎస్ టి 2.0 సంస్కరణలు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. ముఖ్యమంత్రి గారు ఎప్పుడు కలిసి రాష్ట్రానికి సాయం చెయ్యాలని కోరినా వెంటనే స్పందించే అండగా నిలచారు మన నిర్మలా సేతారామన్ . ఆగిపోయిన అమరావతి పనులను సరైన దారిలోపెట్టి అవసరమైన ఆర్థికవనరులు అందించారు. పోలవరాన్ని గతంలో రివర్స్ టెండరింగ్ పేరుతో కాలయాపన చేసి, కాఫర్ డ్యామ్, ఇతర ముఖ్యమైన కాంపొనెంట్స్ ని దెబ్బతీస్తే... ప్రత్యేకంగా నిపుణుల బృందాన్ని ఏర్పాటుచేసి సరైన దారిలో పెట్టారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు అర్ధరాత్రి 12గంటల సమయంలో ముఖ్యమంత్రితో మీటింగ్ పెట్టి నిధులు కేటాయించి స్టీల్ ప్లాంట్ ను సరైన దారిలో పెట్టారు. ఈరోజు ప్రపంచమంతా విశాఖవైపు చూస్తోంది, దానికి కారణంగా భారతదేశంలో అతిపెద్ద డేటా సెంటర్ ఇన్వెస్టిమెంట్. ఇప్పుడు అందరూ క్రెడిట్ తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. గూగుల్ విశాఖకు రావడానికి అండగా నిలబడి అవసరమైన భరోసా అందించారు నిర్మలా సీతారామన్ . ఆమె అండగా నిలవడం వల్లే అనుకున్న పనులు చేయగలుగుతున్నాం.

పెన్ పవర్
తెలుగు దిన పత్రిక
ప్రశ్నించడం మన హక్కు
శ్రీ పొట్టి శ్రీరాములు
తిరుపతి । నెల్లూరు । చిత్తూరు

# తొలి మహాత్ముడు - పూలే

**-డా.యం.ఉమేష్ రావు,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి**



శ్రీకాళహస్తి , పెన్ పవర్,నవంబర్ 28:అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలన మరియు స్త్రీ జనోద్ధరణకు కృషి చేసిన తొలి మహాత్ముడు జ్యోతిబా పూలే అని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు కొనియాడారు.మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం తెలుగుదేశం పార్టీ బిసి విభాగం ఆధ్వర్యంలో స్థానిక పూసల వీధి కూడలిలో పూలే చిత్రపటానికి పూజలు చేసి నివాళులు అర్పించారు.పూలే తన అనుచరులతో కలిసి,బలహీన వర్గాల వారికి సమాన హక్కులను సాధించాలన్న లక్ష్యంతో సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేశారని, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఈ సంఘం అనేక కార్యక్రమాలను నిర్వహించి, జాతీయ స్థాయిలో సామాజిక ఉద్యమానికి నాంది పలికింది అని గుర్తు చేశారు. మహిళలకు,బడుగు బలహీన వర్గాల ప్రజలకు విద్యను అందించేందుకు పూలే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించాడని, వితంతువుల కోసం ప్రత్యేకమైన వసతి సౌకర్యాలు ఏర్పాటు చేసి,వారిని సాధారణ మహిళ లుగా పరిగణించేలా సామాజిక గృహాలను నిర్మించి రక్షణగా నిలిచారని కొనియాడారు. భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులలో ఈ జంట ఉన్నారు.మహాత్మా జ్యోతిబా పూలే సిద్ధాంతాలను కొనసాగిస్తూ మన తెలుగుదేశం పార్టీ కూడా బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా చేసుకొని గత నాలుగు దశాబ్దాలుగా అనేక సంస్కరణలు చేపట్టి బిసి వర్గాల రాజకీయ,సాంఘిక ఆర్థిక అభివృద్ధికి బాటలు వేసిందని కొనియాడారు.గత వైసిపి ప్రభుత్వంలో తీవ్రమైన అణచివేతకు గురైన బిసి వర్గాలకు అండగా నిలిచి, వారికి నాయకత్వ బాధ్యతలు అప్పగించి ముందుకు తీసుకెళుతోందని తెలిపారు.బిసి స్టడీ సర్కిల్ పరిధిలో ఉద్యోగార్ధులకు శిక్షణా కార్యక్రమాలు,వసతి గృహాల ఆధునీకరణ చేయడంతో పాటు,త్వరలో ఆదరణ-3 పథకాన్ని అమలు చేయుటకు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం చర్యలు చేపట్టింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి,తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు,తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి.నారాయణ, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్,నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్,52 వ బూత్ ఇన్ఛార్జి గాజుల భగత్,తిరుపతి పార్లమెంటు నాయకులు సయ్యద్ చాంద్ బాషా,సంజాకుల మురళీకృష్ణ,మణి, కృష్ణమూర్తి, మురళీ నాయుడు,గంగనపల్లి రమేష్,చంద్రబాబు,శేషు,పాస్టర్ మధు, రియాజ్,కిరణ్,నాగరాజు,చాంద్ బాషా, భాస్కర్, గోవర్ధన్,దండపాణి,ఆనంద్ మేస్త్రీ తదితరులు పాల్గొన్నారు.

# తరుముకొస్తున్న మరో తుఫాన్..!

**చిత్తూర్ తిరుపతి కడప నెల్లూరు ప్రకాశం జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.**





తిరుపతి/పెన్ పవర్ / నవంబర్ 28:బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కాస్తా బలపడి వాయుగుండంగా, అనంతరం దిత్వా తుఫాన్ గా మారింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం శ్రీలంక తీరాన్ని అనుకుని తమిళనాడుకు సమీపం లో ఉన్న ఈ తుపాన్ ఆంధ్రప్రదేశ్ వైపుకు వస్తోంది.దీంతో ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ కాస్తా తీరాలకు ముప్పు పొంచి ఉన్నట్లు వాతావరణ విభాగం ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం అప్రమత్తమ వుతోంది.ఏపీలోని తిరుపతి, చిత్తూరు, కడప, నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు దిత్వా తుఫాన్ ముప్పు పొంచి ఉన్నట్లు అందుతున్న సమాచారం మేరకు ప్రభుత్వం అలర్ట్ అయింది. ఇవాళ ఈ ఐదు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో తాజా పరిస్థితిని హోంమంత్రి వంగలపూడి అనిత సమీక్షించారు. అనంతరం వారికి కీలక ఆదేశాలు జారీ చేశారు. రేపు, ఎల్లుండి భారీ వర్షాలతో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని హోంమంత్రి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలని హోం మంత్రి ఆదేశించారు. ఎక్కడ పాణ,ఆస్తి నష్టం జరగకుండా చూడాలన్నారు. కోస్తా తీరం వెంబడి ఈదురుగాలులు వీస్తాయని సూచించారు. కాబ ట్టి ప్రమాదకరమైన హోర్డింగ్స్ వెంటనే తొలగించాలన్నారు. శిథిలావస్థ స్థితిలోని ఇళ్లల్లో ఉండేవారిని గుర్తించి, సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. ఎస్టీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఆ ప్రాంతాల్లో సిద్ధంగా ఉంచాలని మంత్రి అనిత ఆదేశాలు ఇచ్చారు.మరోవైపు జిల్లాల్లో మండల స్థాయిలో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయాలని అధికారులకు హోంమంత్రి సూచించారు. సోమవారం వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే రైతాంగం కూడా వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హోంమంత్రి అనిత సూచించారు.

# ఆదర్శ పొరుగువారు - ఆదర్శ సమాజం... జేఐహెచ్..



శ్రీకాళహస్తి,పెన్ పవర్,నవంబర్ 28 :జమాతే ఇస్లామీ హింద్ సంస్థ చేపట్టిన ఇరుగు పొరుగు వారి హక్కులు. ఉద్యమం గురించి శ్రీ కాళహస్తి పట్టణంలో పలువురు ప్రముఖులు, స్కూల్లో అవగాహన కరపత్రాలు పంచుతూ వివరించడం జరిగింది. నేడు మానవ సంభందాలు అనేవి తెరమరుగు అయిపోయాయనేది నగ్నసత్యం. కావున జమాతే ఇస్లామీ హింద్ సంస్థ పదిరోజులపాటు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నది.. ఇందులో పాల్గొన్నవారు. జమాతే ఇస్లామీ హింద్ సంస్థ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు షేక్ అమీర్ బాష, కాళహస్తి పట్టణ అధ్యక్షులు షేక్ ముహమ్మద్, సభ్యులు యం ముజమ్మిల్ అహ్మద్, షబ్బీర్, దావూద్, గౌస్ మోదీన్, అబ్దుల్ నాశిర్, అబూబకర్ తదితరులు పాల్గొన్నారు.


# 'రైతు సంతోషమే కూటమి ప్రభుత్వ సంతోషం'

**-మునిరాజనాయుడు బీమాల భాస్కర్ ముదిరాజ్**



శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,నవంబర్ 28 :రైతు సంతోషమే కూటమి ప్రభుత్వ సంతోషం' అని కూటమి ప్రభుత్వం రైతుల వెంట నిలుస్తూ "పీఎం కిసాన్ %-% అన్నదాత సుఖీభవ" పథకం కింద వరుసగా రెండు విడతల్లో కలిసి రూ.6,310 కోట్ల మేర ఆర్థిక సాయం అందించడం రైతాంగానికి పెద్ద ఊరట అని రావెళ్ళ మునిరాజా నాయుడు మరియు బీమాల భాస్కర్ ముదిరాజ్ సంయుక్తంగా హర్షం వెలిబుచ్చారు .రైతన్నల వ్యవసాయ అవసరాలను తీర్చడమే ప్రధాన లక్ష్యంగా చేసుకొని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, అందులో భాగంగానే శుక్రవారం కూడా తంగేళ్ళ పాలెం పిఏసియస్ కార్యాలయం వద్ద రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. అలాగే తంగేళ్ళ పాలెం పిఏసియస్ పరిధిలో ఇప్పటి వరకు 144 టన్నుల యూరియా రైతులకు పంపిణీ చేశామని తెలిపారు.పెట్టుబడి భారం తగ్గి,రైతు ఆత్మవిశ్వాసం పెంచడమే లక్ష్యంగా వ్యవసాయ నవశకం చంద్రబాబు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్వినియోగం,ఫుడ్ప్రాసెసింగ్,ప్రభుత్వ మద్దతు అనే 'పంచ సూత్రాలు' ప్రకటించారని తెలిపారు.అన్నదాత సుఖీభవ,సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్,రికార్డు స్థాయిలో ధాన్యం కొనడమే కాకుండా వెంటనే డబ్బు జమచేయడం, రైతుకు నష్టం రాకుండా మామిడి,పొగాకు,కోకో,కాఫీ,మిర్చి, టమాటా, ఉల్లి పంటలకు వందల కోట్ల సబ్సిడీ ఇచ్చి ఆదుకుంటూ... అన్ని విధాలా రైతుకు అండగా నిలుస్తోన్న చంద్రబాబు ప్రభుత్వానికి రాష్ట్ర రైతాంగం కృతజ్ఞతలు తెలుపుతోందని హర్షం వ్యక్తం చేశారు.రైతు పండించిన పంట ఉత్పత్తులను శుద్ధి చేసి,నిల్వ పెట్టి,విలువను జోడించి, మార్కెట్ కూడా కల్పించే ఆహార శుద్ధి పరిశ్రమలను చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది.మొత్తం రూ. 21, 000 పెట్టుబడులతో ఏర్పాటయ్యే 402 యూనిట్లతో రైతుకు అదనపు ఆదాయం రావడమే కాదు,ప్రాంతీయంగా ఉద్యోగాలు కూడా వస్తాయని తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద గంటల తరబడి రైతులు వేచి ఉండాల్సిన అవసరం లేకుండా, రైతు సులభంగా తన ధాన్యం అమ్మకం తేదీ, సమయాన్ని, కొనుగోలు కేంద్రాన్ని కూడా ఎంచుకుని... ఆ టైమ్ కి అక్కడికి వెళ్లి ఏ సమస్యా లేకుండా ధాన్యం అమ్ముకోవచ్చు. ఇందుకోసం వాట్సాప్ లో 7337359375 నెంబర్ ను ప్రభుత్వం కేటాయించడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తొట్టంబేడు మండల అధ్యక్షుడు రావెళ్ళ మునిరాజా నాయుడు,తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్,తిరుపతి పార్లమెంటు నాయకుడు చిల్లకూరు బాలసుబ్రహ్మణ్యం మణి, చంద్రబాబు, రామచంద్ర, పిఏసియస్ అధికారి చిరంజీవులురెడ్డి, పలువురు రైతులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి లోని పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ లో
# ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించిన :ఎమ్మెల్యే బొజ్జల.




శ్రీకాళహస్తి,పెన్ పవర్,నవంబర్ 28 :ఈ సందర్భంగా ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరించాల్సిందిగా ఆదేశించిన శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి.ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, మాట్లాడుతూ నియోజకవర్గంలో కొత్త రకంగా గ్రీవెన్స్ కి సంబంధించి ఒక ఫామ్ రూపొందించడం జరిగిందని ఈ ఫామ్ సంబంధింత అధికారులకు పంపి 15 రోజుల్లో దానిని పరిష్కరించే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు,మన ప్రభుత్వం రాగానే ఊరందరు సమీపంలో నిర్మించిన టిటిడి కళ్యాణ మండపంను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు.ప్రజలందరూ సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే ఫేక్ మెసేజ్లను యాప్లను డౌన్లోడ్ చేయవద్దని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరిన ఎమ్మెల్యే,ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అధికారులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# రాష్ట్ర వెటర్నరీ కౌన్సిల్ ఛైర్మెన్ డా. లక్ష్మయ్య వాఖ్యలు ఉపసంహరించుకోవాలి

## నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నరీ ఆఫీసర్స్ అసోసియేషన్ ఫెడరేషన్ వైస్ ఛైర్మెన్ డా. పరిశిక. అప్పన్నబాబు

గంగవరం, పెన్ పవర్, నవంబర్ 28:గత ఐదు దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంతాల్లో మారుమూల పల్లె ప్రాంతాలలో పాడి అధారిత ప్రజలకు అందుబాటులో ఉంటూ మూగ జీవాల సేవకులు గా ఉన్న పారా వెటర్నరీ సిబ్బంది వెటర్నరీ అనే పదం ఉపయోగించకూడదన్న ఏపీ వెటర్నరీ కౌన్సిల్ చైర్మన్ డా. లక్ష్మయ్య వాఖ్యలు ఉప సంహారించుకోవాలని ఏపీ నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నరీ ఆఫీసర్స్ అసోసియేషన్ ఫెడరేషన్ వైస్ చైర్మన్ డా. పరిశిక. అప్పన్నబాబు కోరారు. గత ఐదు దశాబ్దాలు గా ఇటు రైతులకు, అటు పై స్థాయి అధికారులకు అందుబాటులో ఉంటూ రాష్ట్రము లో పశుసంవర్ధక శాఖ ఖ్యాతి లో పారా వెటర్నరీ సిబ్బంది పాత్ర ఎంతందో ఆఫీస్ సభార్డినేట్ నుండి సంచాలకుల వారి వరకూ తెలిసినదేనని, 2019 లో పంచాయత్ రాజ్ శాఖ ద్వారా పశుసంవర్ధక శాఖ సహాయకులు నియామకం ముందు నుండి అంటే ఐదు దశాబ్దాలుగా పశు సంపద రోగాల బారిన పడకుండా సీజనల్ వ్యాధులు రాకుండా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించడం, వ్యాధి వచ్చిన పశువులకు ప్రాథమిక చికిత్స, మొదలైన కార్యక్రమాలు నిర్వహించడం లో పారా సిబ్బంది పాత్రను గుర్తించంకుండా ఎంతో కష్టపడి సాధించుకున్న పారా వెటర్నరీ కౌన్సిల్ లో లోపాలున్నాయి అసలు ఐదు సంవత్సరాల పశువైద్య విద్య నభ్యచించకుండా వెటర్నరీ అనే పదం వాడకూడదన్న డా. లక్ష్మయ్య వ్యాఖ్యలను ఖండించారు. ఆరోగ్యశాఖ లో ఉండే డాక్టర్ క్రింద పని చేసే ఉద్యోగులను పారా మెడికల్ సిబ్బంది అని అంటారు లేదా వారిని మెడికల్ హెల్త్ డిపార్ట్మెంట్ అని అంటారు మరి వారు తమ క్రింది స్థాయి ఉద్యోగులను మెడికల్ అనే పదం ఉండకూడదని ఎప్పుడు అనలేదే? వారి శాఖలో ఎం పి హెచ్ ఎ గా పదవ తరగతి విద్యార్హత తో విధులలో చేరిన వ్యక్తి పదోన్నతుల ద్వారా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గా గెజిటెడ్ స్థాయి ఉద్యోగి గా పదవీ విరమణ చేస్తున్నారని, వారికి వారి శాఖ లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా పై స్థాయి సిబ్బంది సహాయ సహకారాలు అందిస్తూ ఒక కుటుంబ సభ్యులు మాదిరిగా ముందుకు సాగుతారని అలాంటిది మన శాఖ లో ఈ విధంగా పై స్థాయి అధికారులు క్రింది స్థాయి సిబ్బంది పై ఆధిపత్యం కోసం పశుసంవర్ధ శాఖ ప్రగతిని నీరుగారిస్తున్నారని ఇది రాష్ట్ర వెటర్నరీ కౌన్సిల్ ఛైర్మెన్ తెలుసుకోవాలని హితవు పలికారు. కాగా 1984 వెటర్నరీ కౌన్సిల్ ప్రారంభమైతే 1952 నుండే పశుసంవర్ధక శాఖ లో ఉండే ఆఫీస్ సభార్డినేట్ క్యాడర్ తప్పా మిగతా ఉద్యోగులందరినీ అకౌంటెంట్ జనరల్ ఆఫ్ ఇండియా (ఖజానాశాఖ ) వారు కామన్ వెటర్నరీ డిపార్ట్మెంట్ గా గుర్తించడం జరిగిందని ,ఇకపోతే పారా వెటర్నరీ కౌన్సిల్ సిబ్బంది యొక్క ఉద్యోగ చట్ట బద్ధత, విధుల నిర్వహణ, కోసమేగానీ పై స్థాయి అధికారులతో సమాన స్థాయి మరియు హెూదా కోరుకోవడం లేదని దీని వల్ల ఐ వి సి సభ్యులు లైన మీకు ఏవిదంగా ప్రతిష్టకు భంగం కల్గుతుందో తెలియజేయాలనీ ఆయన అన్నారు. మెడికల్ %డ% హెల్త్ లో ఏఎన్ఎంలు జిఎన్ఎమ్ లు శిక్షణ అనంతరం నర్సింగ్ కౌన్సిల్ లో రిజిస్ట్రేషన్ చేయించుకోవడం పద్ధతి వలే మేము కూడా ఫార వెటర్నరీ కౌన్సిల్ లో రిజిస్ట్రేషన్ చేయించుకోవడంలో తప్పేంటని అయన అన్నారు దేశంలో నే పార వెటర్నరీ కౌన్సిల్ సాధించిన రెండవ రాష్ట్రము గా ఎన్ని అవాంతరాలు ఎదురైన రిజిస్ట్రేషన్ పక్రియ ప్రారంభ మయ్యే వరకూ విశ్రమించేది లేదేని అయన అన్నారు



# పిపిపి విధానం వల్ల ప్రజారోగ్యం సురక్షితం...

సీతారామపురంబిపెన్ పవర్బినవంబర్ 28:ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేటుపరం చేస్తూ తీసుకొచ్చిన పిపిపి విధానం వల్ల పేద ప్రజలకు ఉచిత ఆరోగ్య సేవలు, విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయడమే అని వైసిపి నాయకులు తెలిపారు. శుక్రవారం సీతారామపురం మండలంలోని నెమల్లదిన్నె పంచాయతీ పరిధిలో పిపిపి విధానాన్ని వ్యతిరేకిస్తూ వైసిపి ప్రభుత్వం చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి, సీతారామపురం మండల వైసిపి అధ్యక్షుడు చింతం రెడ్డి సుబ్బారెడ్డి ఆదేశాల మేరకు పంచాయతీ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు వైద్య,విద్యను దూరము చేసే కుట్రను వివరిస్తూ సంతకాలను సేకరించామన్నారు. చంద్రబాబుకు ఏనాడు పేద ప్రజలపై కనికరం లేదు అనేదానికి పిపిపి విధానం తో మరోసారి అర్థమవుతుందన్నారు. ఇప్పటికైనా ప్రజలందరూ కూటమి ప్రభుత్వ పాలన అరాచకాలను గమనించి తగిన బుద్ధి చెప్పాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు పాలకొలను వెంకటరెడ్డి, మేడిపోయిన దుర్గయ్య,వైసీపీ సోంపల్లి యూత్ సెక్రెటరీ ఎన్ వి.రాజు, పాలకొలను రమణారెడ్డి, జమ్మలమడుగు రమణయ్య, జనరాజు పల్లి దేవదాసు, మామిడి రామయ్య, నేదురుపల్లి గురువయ్య, నేదురపల్లి రాజు, గొల్లపల్లి డేవిడ్, షేక్ ఖాజావలి, కొనకొండు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## లారీ తో సహా అక్రమ
# జామాయిల్ కర్ర పట్టివేత




సీతారామపురంబిపెన్ పవర్బినవంబర్ 28:ప్రభుత్వ భూమిలోని జామాయిల్ కర్రను అక్రమంగా లోడ్ చేసి తరలించేందుకు సిద్ధంగా ఉన్న లారీని తహసిల్దార్ షేక్. ఫజిహా, ఎస్ ఐ శివకృష్ణారెడ్డి శుక్రవారం పట్టుకున్నారు. తహసిల్దార్ షేక్. ఫజిహ తెలిపిన వివరాల మేరకు సీతారామపురం గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 447 లో ఉన్న మేత పోరంబోకు భూమిలోనీ జామాయిల్ కర్ర ను అక్రమంగా నరికి లారీ తో తరలించేందుకు సిద్ధంగా ఉందని గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు ఎస్సై శివకృష్ణారెడ్డి తో కలిసి ఘటన స్థలాన్ని చేరుకోక అక్రమంగా లోడుతో సిద్ధంగా ఉన్న లారీని అడ్డుకుని పట్టుకున్నామన్నారు. లారీని సీజ్ చేశామన్నారు. పూర్తి వివరాలను విచారించి తెలుపుతామన్నారు.

## ఏఐసీసీ కార్యదర్శి గణేష్ యాదవ్ ఘనస్వాగతం పలికిన కాంగ్రెస్ నేతలు



శ్రీకాళహస్తి , పెన్ పవర్ , నవంబర్ 28 :డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా, చిత్తూరు జిల్లా, తిరుపతి జిల్లాల సమీక్ష సమావేశమునకు ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఏఐసీసీ కార్యదర్శి గణేష్ యాదవ్ శాలువాలతో, పుష్పగుచ్చాలతో ఘనస్వాగతం పలికిన తిరుపతి జిల్లా కాంగ్రెస్ నేతలు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త ఐరాల లోకేష్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శబరి రాజన్ రెడ్డి, జిల్లా ఎస్ టీ సెల్ అధ్యక్షులు జ్యోతిశ్వర్ నాయక్, రేణిగుంట మండల అధ్యక్షులు రాహుల్, ఆషిఫ్ నాగేష్, సాయి, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.


## ఎన్ఎస్ఎస్ విద్యార్థుల క్యాంపు .

### సీతారామ డిగ్రీ కాలేజ్ సీతారామపురం..




సీతారామపురంబిపెన్ పవర్బి (నవంబర్ 28): మండలంలోని సీతారామ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థుల ఆధ్వర్యంలో నారాయణంపేటలో జరిగిన ఏడు రోజుల స్పెషల్ క్యాంపు శుక్రవారంతో ముగిసింది. చివరి రోజు విద్యార్థులకు ఆట పాటలు నిర్వహించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నరసింహారెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులకు సమాజంలోని సమస్యలను తెలుసుకోవ డానికి ఇలాంటి క్యాంపులు ఉపయోగపడతాయన్నారు. ఈ ఏడు రోజుల్లో గ్రామంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించామని, అందులో భాగంగా విద్యార్థుల్లో ఆరోగ్యం, పరిశుభ్రత అంశంపై అవగాహన, హెల్త్ క్యాంపు ద్వారా పరిశుభ్రత, సహజ వనరుల సంరక్షణ వంటి ఎన్నో కార్యక్రమాలు జరిగాయన్నారు. అనంతరం బెస్ట్ వలంటీరుకు, ఆట పోటీల్లో విజయం సాధించినవారికి సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ కరస్పాండెంట్ ఏ.నరసింహారెడ్డి, ప్రిన్సిపాల్ ఎం.ఉమాశంకర్ ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటేష్ ,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తో భేటీ అయిన సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం



తిరుపతి/పెన్ పవర్/నవంబర్ 29:సత్య వేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం శుక్రవారం తుడా కార్యాలయంలో తుడా చైర్మన్ తితిదే ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారుఈ భేటీ లో తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి కి సత్యవేడు నియో జకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను గురించి వివరించారు నియోజకవర్గ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి, మౌలిక సదుపాయాలకు తుడా నిధులు కేటాయించాలని కోరిన సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం .ఈ భేటీలో సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం తో పాటు అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు

# వైభవంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం



సీతారామపురంబిపెన్ పవర్బినవంబర్ 28:మండల కేంద్రమైన సీతారామపురం గ్రామ పురవీధుల్లో శుక్రవారం అయ్యప్ప భక్తుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. స్థానిక బాలా త్రిపుర సుందరి యోగానంద ఆశ్రమం వద్ద నుంచి ఉత్సవ మూర్తిని ట్రాక్టర్ పై అలంకరించి గ్రామంలోని పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించి అయ్యప్ప స్వాములు భిక్షాటన చేశారు. భక్తులు అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేపట్టారు. అలాగే అయ్యప్ప భక్తులకు నిత్యావసర సరుకులతో పాటు కానుకలను సమర్పించారు. అలాగే డిసెంబరు 3వ తేదీన ఆశ్రమం వద్ద అయ్యప్ప భక్తుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు.

# సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్-ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ

నాయుడుపేట, పెన్ పవర్, నవంబర్ 28:ప్రజా సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ అన్నారు. శుక్రవారం నాయుడుపేట తహసిల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధి,ప్రజా సంక్షేమమే తమ లక్ష్యమన్నారు.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి గ్రామాలు,మండలాల్లో ప్రజా వేదిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ప్రజా దర్బార్‌కు నాయుడుపేట పరిసర ప్రాంతాల ప్రజలు భారీ సంఖ్యలో హాజరై తమ సమస్యల తెలియజేస్తూ వినతి పత్రాలను ఎమ్మెల్యే కి సమర్పించారు.అన్ని అర్జీలను ప్రత్యక్షంగా స్వీకరించిన ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి,సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రెవెన్యూ శాఖ55,పంచాయతీ రాజ్ శాఖ 15,ఇతర శాఖలు 20,మొత్తం 90 అర్జీలను ప్రజలు ఎమ్మెల్యేకు అందజేశారు.ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత అని,ప్రతి గ్రామానికి, ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సేవలు చేరేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.నాయుడుపేట, సూళ్లూరుపేట,తడ,పెళ్లకూరు మండలాల్లో త్రాగునీరు, రహదారులు,రేషన్,పెన్షన్లు, సాగునీటి సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ఎం రాజేంద్ర, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, ఏఎంసి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్, తెలుగుదేశం పార్టీ నాయకులు కట్టా వెంకట రమణారెడ్డి,సన్నారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పేరంశెట్టి శ్రీ రామ్ ప్రసాద్,పలువురు అధికారులు,నాయకులు పాల్గొన్నారు.



# సమస్యలు సుడిగుండంలో జూమానుగుంట గిరిజనులు...

**-పత్రికల్లో ప్రచురితమైన పట్టించుకోనిఅధికారులు ...- కలుషిత నీరు తాగి అనారోగ్య పాలవుతున్న గిరిజనులు..**





పెళ్లకూరు, పెన్ పవర్, నవంబర్ 28:తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం రావులపాడు పంచాయతీలోని జుమానుగుంట గిరిజన కాలనీ సమస్యల సుడిగుండంలో కొట్టు మిట్టు ఆడుతుంది. అనేందుకు ఈ కాలనీలో ఉన్నటువంటి పలు సమస్యలు కళ్లకు కడుతున్నాయి. అధికారులు ప్రజా ప్రతినిధులు మాత్రం గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ఎలాంటి సమస్యలు వచ్చినా పని చేసుకుందాం అనే చెబుతున్న మాటలు పిట్టలదొరలను తలపింపు చేస్తున్నాయని ఇక్కడ ప్రజలు యంగ్యంగా వ్యాఖ్యానిస్తున్నారు. అయితే పాలకులు మాత్రం సమస్యలు ఏమీ లేవన్నట్టు మాత్రం గాను గ్రామాల అభివృద్ధికి నిత్యం పాటుపడు తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారని ప్రజలు వ్యాఖ్యానంలో ఏమాత్రం తప్పులేదని ఇక్కడ సమస్యలు చూస్తే ఎవరికైనా అర్థం కాక మానదు వివరాల్లోకెళ్తే జుమానుగుంటలో సుమారు 30 కుటుంబాలు జీవనాలు సాగిస్తున్నాయి. వీరికి కనీసం మౌలిక వసతులు అయినా తాగునీరు, రోడ్లు సక్రంగా లేకపోవడంతో నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక్కడ ఉన్న వారందరూ వ్యవసాయ కూలీలే వీరికి రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి ఇలాంటి పరిస్థితుల్లో తాగునీరుకి నిత్యం పోరాటం చేయాల్సి వస్తుంది. చేతి పంపులో ఉన్న పనిచేయని పరిస్థితి స్వర్ణముఖి నది నుండి తాగునీరు పైపులైన్ సదుపాయం ఉన్నప్పటికీ కొళాయి లో కలుషితం నీరు సరఫరా అవుతున్నప్పటికీ విధి లేని పరిస్థితుల్లో ఈ తాగునీరు వాడడం వల్ల మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధులు బారిన పడుతున్నారని ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళినప్పటికీ అధికారులు ఎవరు పట్టించుకున్న పాపాన పోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రత్యాయనమయంగా సుదూరంగా వెళ్లి వ్యవసాయ బోర్ లో నుంచి తాగునీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉందని దీనితో కూలీ పనులకు వెళ్లలేక జీవనం సాగడమే కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య ఇలాగ ఉండగా రోడ్డు పరిస్థితి మరి అద్వాన స్థితిలో ఉంది. భీమవరం వరకు బిటి రోడ్డు ఉన్నప్పటికీ అక్కడనుండి గ్రామానికి వచ్చే సుమారు 250 మీటర్లు రోడ్డు పనులు నిలిచిపోవడంతో బురదగుంట్ల మాయమై చెరువులను తలపిస్తున్నాయి. దీనిలో వాహనాలు పోవడమే కష్ట సాధ్యంగా ఉంది. ఈ విషయాన్ని అనేకసార్లు ఆ గిరిజనులు సంబంధిత అధికారుల దృష్టికి ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకొని పోయినప్పటికీ నిధులు వస్తే కేటాయిస్తామని చెబుతున్నారు తప్ప పనులు చేయడానికి సుమతంగా లేరని మా పరిస్థితులు ఎప్పటికీ మారుతాయి అర్థం కావడం లేదని గిరిజనులు వాపోతున్నారు. మరి ఎవరు ఆదుకుంటారో... కాలమే నిర్ణయించాలి..



## బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగాఎంపిక

**బిజెపి ఎంపీటీసీ సభ్యులు చేవూరు వినయ్ నారాయణ..**





బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ నవంబర్28.: బుచ్చిరెడ్డిపాలెం మండలం పెనుబల్లి గ్రామంబిజెపి ఎంపీటీసీ సభ్యులు, ప్రస్తుత కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చేవూరు. వినయ్ నారాయణను భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ కిసాన్ మోర్చారాష్ట్ర అధ్యక్షుడు. చిగురుపాటి. కుమారస్వామి. ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వినయ్ నారాయణ నియామకంపై బుచ్చిరెడ్డిపాలెంలోనిపలువురు. నాయకులు. మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూఆయనను అభినందించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ బాల్యంలోనే లో చేరి ముఖ్య శిక్షక్ గా పనిచేసి,విద్యార్థి దశలోనే నాయకుడు గా పలు విద్యార్థి ఉద్యమాలలో విద్యార్థుల సమస్యలపై పోరాడి 1998 సంవత్సరంలోనే బుచ్చిరెడ్డపాలెం మండల అద్యక్షునిగా, అనంతరం జిల్లా కార్యదర్శి గా జిల్లా ఉపాద్యక్షుడుగా రాష్ట్ర కార్యదర్శి వరకు అనేక బాద్యతలలో తనదైన శైలిలో అనేక సమస్యలపై పోరాడారు కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా ,జిల్లా అద్యక్షుడిగా రైతుల కోసం అలుపెరగని పోరాటం చేశారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో జొన్నవాడ ఆలయ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ కీలు కుప్ప శ్రీనివాస యాదవ్. గండి పెంచలకృష్ణ గాదంశెట్టి. సురేష్ తాళ్లపరెడ్డి. శివకుమార్ రెడ్డి గండి. నారాయణ దాసరి. అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినీలకు అభినందన




బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ నవంబర్ 28.:రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఈనెల 26వ తేదీన అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభలో నిర్వహించిన మాక్ అసెంబ్లీకి ఎంపికైన బెజవాడ బుజ్జమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థిని వి.సంజన, రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి ప్రతిభ పోటీలలో ప్రతిభ కనబరిచి జిల్లా కలెక్టర్ అభినందనలు అందుకున్న 9వ తరగతి విద్యార్థి సాహితీ శ్రీ అభినందన కార్యక్రమాన్ని శుక్రవారం పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు ఎం.దిలీప్ కుమార్, పీవీ రత్నం మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎం. సుజాత, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## బుచ్చిరెడ్డిపాలెం తాలూకా తాలూకా ఏపీ ఎన్జీ జీవోస్ ఎన్నికలు ఏకగ్రీవం

### నూతన కార్యవర్గం ఎంపిక




బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ నవంబర్ 28.బుచ్చిరెడ్డిపాలెం ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ బుచ్చిరెడ్డిపాలెం తాలూకా ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. బుచ్చిరెడ్డిపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం రోజున జరిగిన నామినేషన్ ప్రక్రియలో భాగంగా 11 పోస్టులకు గాను ఒక్కో పోస్టుకు ఒక్కొక్కరి చొప్పున 11 మంది మాత్రమే నామినేషన్లు వేయడంతో ఎన్నికలు ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఎన్నికల అధికారిగా ఉదయగిరి తాలూకా అధ్యక్షులు షేక్. రియాజ్ సహాయ ఎన్నికల అధికారిగా కే .సురేష్ ఎన్నికల పరిశీలకులుగా ఏ.వి .కృష్ణకుమార్ వ్యవహరించారు. బుచ్చిరెడ్డిపాలెం తాలూకా ఏపీ ఎన్జీ జీవోస్ అధ్యక్షులుగా షేక్. బషీర్ సహా అధ్యక్షులుగా బి. రామారావు ఉపాధ్యక్షులుగా వి.వి .శివప్రసాద్, పి. రాధ లక్ష్మి, జి. ప్రవీణ్ కుమార్ లు ఎంపిక అయ్యారు. కార్యదర్శిగా కె రమణయ్య సంయుక్త కార్యదర్శులుగా ఏ.మంజులవాణి, %ణ%. కామేశ్వరమ్మ, బి. శ్రీనివాసులు రెడ్డి, మహిళా సంయుక్త కార్యదర్శిగా ఎస్. రాజేశ్వరమ్మ, కోశాధికారిగా పి శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. నూతన కార్యవర్గం చేత ఎన్నికల అధికారులు ప్రమాణ స్వీకారం చేయించి అభినందనలు తెలియజేశారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బుచ్చిరెడ్డిపాలెం తాలూకా నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారుపల్లి. వెంకటేశ్వర్లు జిల్లా ఇన్చార్జి అధ్యక్షులు నందిమండలం. ఆంజనేయ వర్మ జిల్లా సెక్రెటరీ గాదిరాజు. రామకృష్ణ బుచ్చిరెడ్డిపాలెం తాలూకా తరపున అధ్యక్షులు షేక్ బషీర్ కార్యవర్గ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## బడుగు బలహీనవర్గాల హక్కులకై పోరాడింది జ్యోతీ బాపూలే మాత్రమే!



పలమనేరు,పెన్ పవర్, నవంబరు 28,:బడుగు బలహీనవర్గాల హక్కుల సాధనకు స్వతంత్ర పోరాటాలకు మునుపే కృషిచేసింది జ్యోతీబా పూలే మాత్రమేనని బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మీపతి యాదవ్ అన్నారు. శుక్రవారం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబాపూలే 135వ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో బిసి ఉద్యోగుల సంఘం, మరియు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మీపతి యాదవ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం లక్ష్మీపతి యాదవ్ మాట్లాడుతూ.. మహాత్మ జ్యోతిబాపూలే బడుగు బలహీన వర్గాల హక్కుల సాధన కోసం స్వాతంత్రము ముందుగా నుంచీ పోరాడిన యోధుడని కొనియాడారు. ప్రతి ఒక్కరూ పూలే యొక్క ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. అందరి కంటే పూలే చరిత్రలో చిరస్మరణీయులని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘ నాయకులు గ్రంథాలయ అధికారి హేమంత్ కుమార్,బీసీ ఉద్యోగుల సంఘ సోషల్ మీడియా కన్వీనర్ పి.బి.బాల సుబ్రమణ్యం, నాయకులు చాణిక్య,బీసీ సంక్షేమ సంఘ నాయకులు కృష్ణప్ప,లాడెన్,బీసీ యువజన సంఘం నాయకులు హేమంత్ కుమార్ యాదవ్, నయీమ్ భాష,సుభాష్, మహేష్,ప్రకాష్ లతో తదితరులు పాల్గొన్నారు

## బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దూరు లో మలిదేవి బ్రిడ్జి డైవర్షన్



బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ నవంబర్ 28. పెద్దూరు ప్రజల చిరకాల వాంఛ తీరబోతుంది గత కొన్ని సంవత్సరాలుగా శిథిలావస్థలో ఉన్న మళిదేవి బ్రిడ్జి కొత్తగా నిర్మించబోతున్న సందర్భంగా మళిదేవి వంతెన పై డైవర్షన్ రోడ్డు పనులు జరుగుతున్న జరుగుతున్న నేపథ్యంలో గౌరవనీయులు నెల్లూరు పార్లమెంటు సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్ర భాకర్ రెడ్డి మరియు మన కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కృతజ్ఞతలు తెలుపుకుంటున్న బుచ్చిరెడ్డిపాలెం పెద్దూరు గ్రామ ప్రజలు మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీ ఇప్పగుంట సుధాకర్ రెడ్డి

# టిడ్కో అపార్ట్మెంట్‌లో కార్డన్ సర్చ్.

## సరైన పత్రాలు లేని 23 బైకులు స్వాధీనం.

కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) నవంబర్ 28:సామాన్య ప్రజలలో ధైర్యం నింపుతూ పోలీసు వ్యవస్థ పట్ల విశ్వాసం పెంచటానికి, జిల్లాలో అసాంఘీక కార్యకలాపాల అడ్డుకట్టే లక్ష్యంగా, కావలి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మద్దూరుపాడు గ్రామంలోని టిడ్కో అపార్ట్మెంట్ నందు శుక్రవారం జిల్లా యస్.పి. ఆదేశాల మేరకు, అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సూచనల మేరకు, కావలి డి.ఎస్.పి. పి శ్రీధర్. ఆధ్వర్యంలో కావలి సబ్ డివిజన్ లోని %జ×% లు, %వా×% లు, సిబ్బంది మరియు స్పెషల్ పార్టీలతో కలిపి సుమారు 75 మందితో కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ ఆపరేషన్ లో సరైన పత్రాలు లేని 23 బైకులు స్వాధీనం చేసుకొని అనుమానితులను తనిఖీ చేసి వారి వేలిముద్రల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి , పి.శ్రీధర్ మాట్లాడుతూ నేర నియంత్రణ, అసాంఘిక కార్యక్రమాల అడ్డుకట్టకి పోలీసు శాఖ నిర్వహించే కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమానికి ప్రజలు వంతు సహకారాన్ని





అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, దొంగతనాల నివారణ, శాంతి భద్రతలను పరిరక్షణ, అసాంఘీక శక్తుల ఏరివేతే లక్ష్యం గా ప్రత్యేక కార్యాచరణ ద్వారా జిల్లాలో హింసాత్మక చర్యలు అరికట్టుటకు ప్రణాళికలు జిల్లాలో అసాంఘీక కార్యకలాపాల నిర్మూలనకు కఠిన ఆదేశాలు అతిక్రమించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు నమోదు చేస్తాం అన్నారు. ఈ శోధన ముఖ్య ఉద్దేశ్యం పరారీలో ఉన్న నేరస్తులను గుర్తించి అదుపులోకి తీసుకోవడం మరియు గంజాయి కొరకు ప్రత్యేకముగా తనిఖీ నిర్వహించుట మరియు వెండి, బంగారు వంటి చోరీ సొత్తు, అనుమానంగా ఉన్న రికార్డులు లేని అన్నీ వస్తువులు, వాహనాలు, అక్రమ మద్యం, ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మాదక ద్రవ్యాలు వాటివి గుర్తించి స్వాధీన పరుచుకోవడం జరుగుతుందన్నారు. టిడ్కో అపార్ట్మెంట్ నందు గల ఇళ్ళలో ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. చట్ట వ్యతిరేక చర్యలు, అసాంఘిక కార్యకలాపాలు, అనుమానాస్పద వ్యక్తులకు సంబంధించిన ఏదైనా సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112/100 కు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ జి రాజేశ్వరరావు, టూ టౌన్ సిఐ గిరిబాబు, వన్ టౌన్ సిఐ ఫిరోజ్, ఎస్సైలు సుమన్, తిరుమలరెడ్డి, బాచి బాబు, తదితరులు పాల్గొన్నారు.

# మా కుటుంబ కలహాలకు పమిడి రవికుమార్ చౌదరికి ఎటువంటి సంబంధం లేదు.

## చేజర్ల మహేశ్వరెడ్డి వివరణ.

కావలి :పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్ )నవంబర్ 28:మా కుటుంబ కలహాలకు రాష్ట్ర టిడిపి కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరికి ఎటువంటి సంబంధం లేదని కావాలనే ఆయనను రాజకీయంగా ఇబ్బంది పెట్టేందుకు నా భార్య గీతాంజలి ఆయనపై నిందారోపణలు చేస్తుందని భర్త చేజర్ల మహేశ్వర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కావలి పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్ నందు వారు కుటుంబ సభ్యులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 2016లో నాకు వివాహం అయిన నాటి నుంచి కొద్ది రోజులు మేము సజావుగానే కాపురం చేసామని అనంతరం మా ఇరువురు మధ్య చిన్నపాటి గొడవలు తలెత్తాయని తెలిపారు. నేను కానీ నా కుటుంబ సభ్యులు కానీ ఎప్పుడూ కూడా నా భార్య గీతాంజలి పై ఎటువంటి దాడులు గాని చేయలేదని కావాలనే వారి అమ్మ కామాక్షి చెప్పిన లేని పోని మాటలు విని నాపై ప్రతినిత్యం గొడవలకు దిగేవారని తెలిపారు. ఎన్నోసార్లు




పెద్దల సమక్షంలో ఇరువురు మాట్లాడుకున్నా ఆమె వారి అమ్మ మాటలు వినే నాతో కాపురానికి రాలేదని తెలియజేశారు. అయితే మా స్వగ్రామం దగదర్తి మండలంలో మాకు ఎటువంటి భూములు లేవని మా బ్రతుకు తెరువు కోసం పమిడి రవికుమార్ చౌదరి భూములను మేము కౌలుకు చేసుకుంటున్నామని తెలిపారు. అయితే మా పరిస్థితి చూసిన ఆయన మాకు ఇల్లు లేకపోవడంతో ఆయన గెస్ట్ హౌస్ లోనే ఓ ఇంటిలో ఉండమని చెప్పటంతో అక్కడే ఉంటున్నామని తెలిపారు. అయితే ఆయన ఎప్పుడూ కూడా మా భార్య గీతాంజలి పట్ల అసభ్యకరంగా మాట్లాడటం కానీ , లైంగిక వేధింపులు చేయటం కానీ , కొట్టించటం గాని లేదని, ఏదైనా ఆధారం ఉంటే బయట పెట్టాలని కోరారు. పమిడి రవికుమార్ చౌదరి కూడా మా గొడవలు తెలుసుకుని ఎన్నోసార్లు సర్ది చెప్పినా నా భార్య వినలేదని తెలియజేశారు. అలానే గతంలో పమిడి రవికుమార్ చౌదరి పై దురుద్దేశంతోనే ఆయన సమక్షంలో మా భార్యను కొట్టినట్లు మా భార్య గీతాంజలి కేసు నమోదు చేయడంతో ఆయనపై కేసు నమోదు చేసారని తెలిపారు. అసలు మా కుటుంబ కలహాలకు ఆయనకు ఏ సంబంధం లేకపోయినా ఆయనను ఈ కేసులో ఇరికించారన్నారు. మా భార్య చేసే పనులు నచ్చకనే నేను విడాకులకు అప్లై చేశానని ఆ విషయం కోర్టులో నడుస్తుందని కోర్టు ఇచ్చే తీర్పును బట్టి మేము నడుచుకుంటామని తెలిపారు. అలానే కోర్టు వాయిదా కోసం మంగళవారం కోర్టుకు వచ్చిన మేము వాయిదా అనంతరం తిరిగి వెల్తుండగా మా భార్య గీతాంజలి వారి అమ్మ కామాక్షి గొడవకు దిగి దాడికి ప్రయత్నించారని మాకు ఎటువంటి సంబంధం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వర్ రెడ్డి తండ్రి మహేందర్ రెడ్డి తల్లి సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కె.రామస్వామికి అభినందనలు తెలిపిన పి.హెచ్.పి సభ్యులు.



కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్ -)నవంబర్ 28 కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా) కావలి డివిజన్ అధ్యక్షులు పిడుగు వెంకటరమణయ్య ఆధ్వర్యంలో శుక్రవారం, కందుకూరు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సమావేశ మందిరము నందు నూతనముగా కావలి ఐఎంఏ అధ్యక్షులు గా ఎన్ని కైన ప్రముఖ కీళ్లు, ఎముకల, నరముల వైద్య నిపుణులు డా.కందుకూరు రామస్వామిని మర్యాదపూ ర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి, శుభాభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు పివి రమణయ్య మాట్లాడుతూ కావలి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైద్యులకు ఒక గైడులా ఉపయోగ పడుతుందని అనడంలో సందేహం లేదని, కావలి బ్రాంచ్ ఐఎంఏని ఇంకా ఉన్నత స్థాయికి తీసుకొని వెళ్తారు అనడంలో అతిశయోక్తి లేదన్నారు. వైద్యులకు కావలసిన సలహాలు, సహాయ, సహకారాలు అందిస్తూ, వైద్య విధానంలో నూతన ప్రక్రియలు తెలి యజేసేందుకు కూడా ఐఎంఏ ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. ఇంకా వారి సమస్యలను పరిష్కరించడంలో కూడా ముందుంటుందని, అన్ని సంఘాల కన్నా ఐఎంఏ కావలిలో ప్రత్యేక గౌరవం, గుర్తింపు ఉందని కొనియాడారు. వైద్యుల సంక్షేమానికి కృషి చేయడంలో కావలి ఐఎంఏ ముందుంటుందని పేర్కొన్నారు. అనంతరం కావలి ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రామస్వామి మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు గ్రామాలో ప్రాథమిక వైద్య సేవలు అందిస్తూ, క్లిష్టతరమైన, కష్టతరమైన, అత్యవసర కేసులను దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి గాని, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి గానీ రెఫర్ చేసి, రోగి ప్రాణాలను నిలబెట్టాలని, గ్రామీణ వైద్యులు ప్రాథమిక వైద్య సేవలు మాత్రమే అందించి, సత్వరం వారికి మెరుగైన చికిత్స కొరకు దగ్గర్లోని ఆసుపత్రికి సిఫారస్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి షేక్ జిలాని, నాయకులు ఓట్టూరు మస్తానయ్య, ఏల్చూరు వెంకట చలపతి రావు, మొగిలి దయాకర్ రావు, మంచికలపాటి సాయినాథ్ సింగ్, పి.సుబ్బరాయులు తదితరులు పాల్గొన్నారు

## ఆవాస్ యాప్ నందు సర్వే చేయించుకోవాలి.



కావలి: పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) నవంబర్ 28ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఇళ్ల నిర్మాణాలు చేసుకోవలసిన వారు ఈనెల 30వ తేదీలోగా ఆవాస్ యాప్ లో సర్వే చేయిం చుకోవాలని ఇంచార్జ్ హౌసింగ్ డి.ఇ. శ్రీనివాసులు అర్హులైన లబ్ధిదారులు ఇంటి స్థలం ఉన్న లేకపోయినా వారు ఆవాస్ యాప్ లో వివరాలు తెలపాలని సూచించారు. ఈ యాప్ ద్వారా వివరాలు పొందుపరిచిన లబ్ధిదారులకు గృహ నిర్మాణాలు పొందే అవకాశం ఉన్నట్టు తెలిపారు. కావున లబ్ధిదారులు ఈ నెల 30వ తేదీ లోపు ఆవాస్ యాప్ లో సర్వే చేయించుకోవాలని తెలియజేశారు.

## సీనియర్ కార్మికులను సత్కరించిన ఆర్టీసీ చైర్మన్ స్వచ్ఛ ఆర్టీసీ అందరి లక్ష్యం కావాలి.

### ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి.



కావలి :పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) నవంబర్ 28:స్త్రీ శక్తి పథకం విజయవంతం అవడంలో గ్యారేజ్ కార్మికుల కృషి అభినందనీయం అని ఎపియస్ ఆర్టీసీ, నెల్లూరు జోన్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అయన కావలి డిపో గ్యారేజ్ ను సందర్శించారు. గ్యారేజ్ శుభ్రత నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఈ సందర్బంగా గ్యారేజ్ పనిచేస్తున్న సీనియర్ మెకానికల్ సిబ్బందిని, ఒప్పందపు కార్మికులను సత్కరించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ, గతంలో 65 శాతం ఉన్న అక్యూపేషన్ రేషియో 100 శాతంకు పైగా పెరిగిందని అన్నారు. పెరిగిన ప్రయాణికుల రద్దీకి తగిన విధంగా బస్సులను దృఢపరచి, సిద్ధం చేయడంలో గ్యారేజ్ సిబ్బంది పాత్ర క్రియాశీలమైనదని ఆయన అన్నారు. అదే విధంగా బస్టాండ్ మరియు గ్యారేజ్ లను శుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య సిబ్బంది పనితీరును కూడా మరువజాలదని వివరించారు. పారిశుధ్య విభాగంలో పనిచేసే సిబ్బందికి పియఫ్ సౌకర్యంతో పాటు, ఆరోగ్య పరిరక్షణకు ఈయస్ఐ సౌకర్యం కూడా కల్పించామని, ఏ సౌకర్యాలను వినియోగించుకోవాలని అయన అన్నారు. బస్టాండ్ మరియు గ్యారేజ్ చెత్తను ఎప్పటికప్పుడు తొలగించడంలో, మునిసిపల్ కమీషనర్ సహకరించేలా శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డితో మాట్లాడుతానని ఆయన చెప్పారు. బస్టాండ్ లో ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్, నూతన మరుగుదొడ్ల ఏర్పాటుకు ప్రయత్నం చేస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్బంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ, తమ సంక్షేమంపై శ్రద్ధ చూపిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేసారు. డిపో మేనేజర్ డి ఆదినారాయణ మాట్లాడుతూ, జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా డిపోను తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ (మెకానికల్ ) బి మల్లికార్జున, అసిస్టెంట్ మేనేజర్ ( ట్రాఫిక్ ) యం కల్పన, ఉద్యోగసంఘ నాయకులు పాల్గొన్నారు.


# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు.



కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) నవంబర్ 28:కావలి రూరల్ మండలంలోని సర్వాయపాలెం జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ లో శుక్రవారం ప్రధానోపాధ్యాయులు తోట. వెంకటేశ్వర్లు అధ్యక్షతన 'మహాత్మ జ్యోతిరావు పూలే' వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా తోట. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆనాడు సమాజంలో కుల వివక్షత ఎక్కువగా ఉండేదని, దళితులకు, స్త్రీలకు చదువుకునే అవకాశం ఉండేది కాదని, అందుకే సమాజం అభివృద్ధి చెందాలంటే అందరికీ చదువు ఉండాలని 'పూలే' బలంగా నమ్మారని తెలియజేశారు. బాలికల కోసం దేశంలో మొట్టమొదటిసారిగా బాలికల పాఠశాల ప్రారంభించిన ఘనత ఆయనకే దక్కిందని తెలియజేశారు. పేదలు, కార్మికులు మరియు రైతుల హక్కుల కోసం "సత్యశోధకు సమాజ్" (సత్య అన్వేషణ మండలి) అనే సంస్థను స్థాపించారని, వితంతు వివాహాలను ప్రోత్సహించడానికి, కుల వ్యవస్థ నిర్మూలించడానికి ఆయన ఎన్నో రకాల పోరాటాలు చేశారన్నారు. "విద్య లేనివాడు వివేకవంతుడు కాడని, వివేకం లేనివాడు నీతిమంతుడు కాడిని" చాటిచెప్పిన మహాత్ముడు మన జ్యోతిరావు పూలే అని ప్రధానోపాధ్యాయులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## బుచ్చిరెడ్డిపాలెం పట్టణానికి చెందిన టిడిపి నేత దొడ్ల కోదండరామిరెడ్డి దాతృత్వం చాటుకున్నారు.

బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ నవంబర్ 28.:ఖాజా నగర్ కి చెందిన రసూ ల్ బీ అనే వృద్ధురాలు ఒంటరిగా నివసిస్తున్నారు. వృద్ధురాలు ఆర్థిక ఇబ్బం దులు పడుతుందని స్థానిక టిడిపి పట్టణ ఆర్గనైజర్ సెక్రటరీ సుభా హనీ టిడిపి నేత దొడ్ల కోదండరామిరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన ఆర్థిక సహాయం తో పాటు నిత్యవసర సరుకులు అందజేశారు. దీంతో ఆమె వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనరుగాల బారిన పడి ఆర్థిక ఇబ్బం దులతో పేదవారిని పీ 4 విధానంలో దత్తత తీసుకుని చేయూతనందిం చాలని ఆయన పిలుపునిచ్చారు.



# శంషాబాద్ విమానాశ్రయం మించి... బెజవాడ విమానాశ్రయం



బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

విజయవాడ విమానాశ్రయంలో నూతన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ బిల్డింగ్ పనులు తుదిదశకు చేరాయి. గ్లాస్, స్టీల్ స్ట్రక్చర్‌తో నిర్మించిన ఈ భవనం ప్రస్తుతం 80 శాతం పూర్తయింది, మిగిలిన 20 శాతం పనులు మార్చి నాటికి పూర్తయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అంతర్గత పనులు, ముఖ్యంగా ఇంటీరియర్ పనులు, ఈ నాలుగు నెలల కాలంలో పూర్తి కావాల్సి ఉన్నాయి. టెర్మినల్ అభివృద్ధి చెందుతున్న సమయంలో, 40 కోట్లతో నిర్మించిన ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) టవర్, ఏబీసీ కాంప్లెక్సులు అందుబాటులోకి వచ్చాయి. అలాగే, కొత్త ఆప్రాన్ పనులు కూడా పూర్తి అయ్యాయి, ఇవి భారీ విమానాలను పార్కింగ్ చేయడానికి అనుకూలంగా తయారయ్యాయి. గ్రాండ్ ఎంట్రన్స్ పనులు 95 శాతం పూర్తయ్యాయి, ఇక్కడకు చేరుకోవడానికి శంషాబాద్ తరహా మినీ ఫ్లైఓవర్ కూడా ఏర్పాటు చేయబడింది, ఇదిది కూడా దాదాపు 90 శాతం పూర్తయింది.విజయవాడ విమానాశ్రయ కొత్త ఇంటిగ్రేటెడ్ టెర్మినల్‌లో దేశీయ, అంతర్జాతీయ ప్రయాణాల కోసం ప్రత్యేక చాంబర్లను ఏర్పాటు చేస్తున్నారు. అలాగే, అధికార కార్యాలయాలు, గెస్ట్ హౌస్, అరైవల్స్, డిపార్చర్స్, కస్టమ్స్, సెక్యూరిటీ, ఇమ్మిగ్రేషన్, కమర్షియల్ బ్లాకులు వంటి అనేక సదుపాయాలు సిద్ధమవుతున్నాయి. ముఖ్యంగా, సెంట్రలైజ్డ్ ఏసీ, పర్యావరణహిత విద్యుత్ వ్యవస్థలు, కన్వేయర్ బెల్ట్స్ వంటి ఆధునిక సదుపాయాలు టెర్మినల్‌లో ఏర్పాటు కానున్నాయి. వెయిటింగ్ ఏరియాలు, మూడు ఏరో బ్రిడ్జిల నిర్మాణం 90 శాతం పూర్తయ్యాయి, కాంక్రీట్ స్ట్రక్చర్ కూడా పూర్తి అయింది. వాటి మీదుగా ప్రయాణికులు విమానంలో నేరుగా ప్రవేశించవచ్చు.ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న పనులన్ని శరవేగంగా కొనసాగుతున్నాయి, మరిన్ని డిజైన్ పనులు ఈ నెల మూడో వారంలో చేపట్టనున్నారు అధికారులు. గార్డెనింగ్, అంతర్గత రోడ్లు, కార్ పార్కింగ్ ప్రాంతం కూడా సిద్ధమయ్యాయి, వీటిని సోలార్ ఎనర్జీతో సన్నద్ధం చేసేందుకు ప్రణాళికలు రూపొందిచారు అధికారులు. ఇక మొత్తానికి ఈ నూతన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ నిర్మాణం పూర్తయితే ఈ గన్నవరం ఎయిర్‌పోర్టు దక్షిణ భారతదేశంలో ఉన్న మరో ప్రధాన విమానాశ్రయాలో ఒకటా అవతరించనుంది

# పల్లెల్లో పండుగ 2.0

బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా 4 వేల కిలోమీటర్లు రోడ్లు నిర్మించినట్లే, పల్లె పండగ 2.0లో రెండింతల అభివృద్ధికి శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా 13,326 గ్రామ పంచాయతీల పరిధిలో రూ.6,787 కోట్ల వ్యయంతో 53,382 అభివృద్ధి పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. పల్లె పండగ విజయం ఇచ్చిన స్ఫూర్తిని కొనసాగిస్తూ పల్లె పండగ 2.0 కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని పవన్ తెలిపారు. పల్లె పండగ 1.0 కార్యక్రమం ద్వారా రూ. 2,525 కోట్ల విలువైన పనులు టైం బౌండ్ విధానంలో పూర్తి చేశాం. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించాం. పాడి రైతుల కోసం 22,500 మినీ గోకులాలు ఏర్పాటు చేశాం. మూగజీవాల దప్పిక తీర్చడానికి 15 వేల నీటి తొట్టెలు నిర్మించాం. లక్షకు పైగా నీటి కుంటలు ఏర్పాటు చేశాం. ఇప్పుడు పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా రూ. 5,838 కోట్ల అంచనా వ్యయంతో 8,571 కిలోమీటర్ల కొత్త రహదారులు నిర్మిస్తున్నామని తెలిపారు. పాత రహదారులకు పునర్నిర్మాణం చేయబోతున్నాం. రూ. 375 కోట్ల వ్యయంతో 25 వేల మినీ గోకులాలు, రూ. 16 కోట్ల అంచనాతో 157 కమ్యూనిటీ గోకులాలు ఏర్పాటు చేస్తాం. రూ. 4 కోట్ల వ్యయంతో 58 కిలోమీటర్ల మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేశాం. పంచాయతీల పరిధిలో రూ. 406 కోట్లతో 15 వేల కొత్త అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం. రూ.148 కోట్లతో డీపీఆర్సీ, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం చేయనున్నాం. వీటితోపాటు కోనసీమకు అదనంగా మరో రూ.100 కోట్లు నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఐదేళ్ల వైసీపీ పాలనను ఒకసారి గుర్తు చేసుకుంటే గుంతలుపడ్డ రోడ్లు, మరమ్మతులు నోచుకోని కాలువలు, పాలనపై ప్రశ్నిస్తే పెట్టిన అక్రమ కేసులు గుర్తుకొస్తాయి. గత ప్రభుత్వం నుంచి మన ప్రభుత్వానికి వారసత్వంగా ఏదైనా వచ్చింది అంటే అవి అప్పులు, సమస్యలు మాత్రమే. గత ప్రభుత్వ హయాంలో నాయకుల దగ్గరకు వెళ్లి ఇది చేయండి అని అడిగే పరిస్థితి ఉండేది కాదు. మార్పు కావాలని యువత బలంగా తీసుకున్న నిర్ణయంతో ఈ రోజు ప్రభుత్వం మారిపోయింది. అభివృద్ధి పనులకు వేల కోట్లు ఖర్చు చేయగలుగుతున్నామని గుర్తుచేశారు. ప్రభుత్వంలా మేము దోచుకోవడం లేదు. ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టడం లేదు. సంక్షేమం పేరుతో అభివృద్ధిని నిర్లక్ష్యం చేయడం లేదు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇస్తున్నాం. అభివృద్ధికి వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. పెన్షన్లు మీకంటే బలంగా ఇస్తున్నాం. నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక తరహాలో ఇక్కడ విప్లవాలు వస్తాయని కొంతమంది నాయకులు కలలు కంటున్నారు. గత ప్రభుత్వం ఇంకో ఏడాది అధికారంలో ఉంటే అలాగే జరిగేది. కానీ అదృష్టవశాత్తు ఎలాంటి గొడవలు లేకుండానే ఓటు అనే ఆయుధంతో యువత ప్రభుత్వాన్నే మార్చేశారని అన్నారు

# క్లిష్టంగా మారుతున్న కృష్ణా జలాలు

బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

:రెండు తెలుగు రాష్ట్రాల మధ్యనే కాదు, పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రంతో కూడా కృష్ణా జలాల అంశం మరింత క్లిష్టంగా మారుతోంది. ఈ సమస్యపై ఇప్పటి వరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్దగా వ్యాఖ్యలు చేయకుండా నిశ్శబ్దంగా వ్యవహరించారు. అవసరమైనప్పుడు మాత్రమే స్పందిస్తూ, సముద్రంలో వృథాగా కలుస్తున్న నీటిని అన్ని రాష్ట్రాలు కలిసి ఉపయోగించుకోవాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. అయితే తెలంగాణ , కర్ణాటక మాత్రం తమ తమ వాదనలను గట్టిగా ముందుకు పెడుతున్నాయి.ప్రస్తుతం కర్ణాటక ప్రభుత్వం కృష్ణా నదీ జలాల కేటాయింపును తిరిగి పరిశీలించాలని కేంద్రాన్ని కోరుతోంది. మరోవైపు, తెలంగాణ ప్రభుత్వం మాత్రం ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు మాత్రమే జలాల పంపిణీ జరిగిందని, తెలంగాణ రాష్ట్ర విభజన తర్వాత కొత్త కేటాయింపు జరగలేదని చెబుతోంది. విభజన తర్వాత తమ సాగు భూములు పెరిగిన నేపథ్యంలో, వాటాకు సరిపోయే నీరు ఇప్పటికీ అందడం లేదని తెలంగాణ వాదిస్తోంది.ఈ వివాదం తీవ్రం అవుతున్న తరుణంలో ఏపీ ప్రభుత్వ వాదన మాత్రం పెద్దగా బయటకు రావడం లేదు. జలవనరుల శాఖ కేంద్రానికి తమ అభిప్రాయాన్ని తెలియజేశామని చెబుతోంది. ఇదిలా ఉండగా, తెలంగాణ ప్రభుత్వం ఈ మొత్తం వివాదంపై సుప్రీంకోర్టు లో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పరిణామాల మధ్య వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి కూడా సీఎం చంద్రబాబుకు లేఖ రాస్తూ, కృష్ణా జలాల పునః సమీక్ష వల్ల ముఖ్యంగా రాయలసీమ ప్రాంతం తీవ్ర నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు.అంతలోనే ఈ వ్యవహారం త్వరలోనే సుప్రీంకోర్టు విచారణకు రానుండటంతో ఏపీ ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగింది. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి చంద్రబాబు జలవనరుల శాఖ అధికారులు, నిపుణులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన కృష్ణా జలాల పునః సమీక్షకు ఏపీ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోదని స్పష్టం చేశారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన కేటాయింపుల ప్రకారమే ప్రస్తుత వినియోగం జరుగుతోందని సుప్రీంకోర్టుకు స్పష్టంగా వివరించాలని సూచించారు.అలాగే, సముద్రంలో కలుస్తున్న అధిక నీటిని వృథా చేయకుండా వినియోగించుకునే అవకాశాన్ని కూడా కోర్టు ముందు బలంగా ప్రస్తావించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం గట్టి వాదనలు వినిపించే బాధ్యత జలవనరుల శాఖదేనని, ఈ విషయంలో ఎలాంటి వెనుకడుగు వేయరాదని చంద్రబాబు స్పష్టం చేశారు. మొత్తానికి, కృష్ణా జలాల వివాదం మళ్లీ ముందుకు వచ్చి రాజకీయ వేడి పెంచిన సమయంలో, ఏపీ ప్రభుత్వం కూడా కోర్టులో బలంగా నిలబడే సిద్ధతను చూపుతోంది.

# సంక్రాంతి బాదుడు షురూ..

బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666




సంక్రాంతి పండుగ దగ్గర పడుతుండటంతో ప్రైవేట్ బస్సు ఆపరేటర్లు ఛార్జీలను విపరీతంగా పెంచుతున్నట్టుగా ఆరోపణలు వస్తున్నాయి. హైదరాబాద్ నుండి విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి వంటి నగరాలకు వెళ్లే రైళ్లు, ఏపీఎస్‌ఆర్టీసీ బస్సులలో టిక్కెట్లు ఇప్పటికే అమ్ముడయ్యాయి. దీని వలన ప్రయాణికులు ప్రైవేట్ బస్సు సర్వీసులపై ఆధారపడవలసి వస్తోంది. ఇదే ఆసరాగా చేసుకుని ప్రైవేట్ ట్రావెల్స్ దండుకుంటున్నాయి.రవాణా శాఖ, రైల్వే విభాగాలు ప్రత్యేక బస్సులు, రైళ్లను ప్రకటించడంలో ఆలస్యం చేస్తున్నాయని, దీని వలన ప్రైవేట్ బస్సుల టికెట్లకు డిమాండ్ మరింత పెరుగుతుందని కొందరు ఆరోపిస్తున్నారు. జనవరి 9, 10 తేదీలు పండుగ సీజన్‌కు దగ్గరగా ఉండటంతో బుకింగ్‌లు గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. ఛార్జీలు విపరీతంగా పెరిగాయి. ఏపీఎస్‌ఆర్టీసీ 50 శాతం గరిష్టంగా అదనపు పండుగ ఛార్జీలను వసూలు చేస్తుండగా, ప్రైవేట్ బస్సు ఆపరేటర్లు రెండు నుండి మూడు రెట్లు ఎక్కువ ఛార్జీలను వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఛార్జీలను పెంచడంపై పదేపదే ఫిర్యాదులు వచ్చినప్పటికీ చర్యలు తీసుకోకపోవడంపై రవాణా శాఖ విమర్శలు ఎదుర్కొంటోంది.హైదరాబాద్–విశాఖపట్నం మార్గంలో ఏపీఎస్‌ఆర్టీసీ ఛార్జీ రూ.1,889 కాగా, ప్రైవేట్ బస్సు ఆపరేటర్లు సీటర్‌కు రూ.5,000 నుండి రూ.5,999 వరకు, స్లీపర్ బెర్త్‌కు రూ.6,999 వరకు వసూలు చేస్తున్నారు. హైదరాబాద్ నుంచి రాజమహేంద్రవరం మధ్య ప్రయాణానికి ఏపీఎస్‌ఆర్టీసీ ఛార్జీ సూపర్ లగ్జరీ సర్వీస్‌కు రూ.1,032 నుండి స్లీపర్‌కు రూ.2,338 వరకు ఉంటుంది. అయితే ప్రైవేట్ బస్సులు సీటర్ టిక్కెట్లకు రూ.2,599 నుండి రూ.4,999 వరకు, స్లీపర్‌కు దాదాపు రూ.5,999 వరకు వసూలు చేస్తున్నాయి.అదేవిధంగా హైదరాబాద్ నుండి విజయవాడకు ప్రయాణించే ప్రయాణీకులు సాధారణంగా ఏపీఎస్‌ఆర్టీసీ బస్సులలో రూ.440 చెల్లిస్తారు. కానీ ప్రైవేట్ ఆపరేటర్లు సీటర్‌కు రూ.1,750 నుంచి రూ.1,790 మధ్య తీసుకుంటున్నారు. స్లీపర్‌లో రూ.3,500 నుంచి రూ.5,999 మధ్య ఛార్జీలను నిర్ణయించారు. హైదరాబాద్–బెంగళూరు మార్గంలో ఏపీఎస్‌ఆర్టీసీ స్లీపర్ టికెట్ ధర రూ.1,203, అయితే ప్రైవేట్ బస్సు ఛార్జీలు ఆపరేటర్‌ను బట్టి రూ.2,799 నుంచి రూ.6,899 మధ్య ఉంటాయి.

# ముందుకు సాగని కోటి సంతకాలు

బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

రావాలి.. మళ్లీ గెలవాలి.. వచ్చేది కూడా మనమే.. ఇక దూకుడే.. ఫీల్డ్‌లోనే ఉండాలి.. గ్రౌండ్ ప్రిపేర్ చేసుకోవాలి.. లీడర్లకు వైసీపీ అధినేత జగన్ పదేపదే చేస్తున్న దిశానిర్దేశం ఇది. వచ్చే ఎన్నికల వరకు జనంలోనే ఉండి..గెలిచి తీరాలని ఆశ పడుతున్నారు. అందుకోసం గతేడాది నుంచే ప్రణాళికలు రచిస్తున్నారు.జిల్లాల టూర్ చేపడుతారనని చెప్పి..ఇప్పటివరకు పెద్దగా యాక్టీవిటీ ఏం చెప్పట్టలేదు వైసీపీ అధినేత. అడపా తడపా పర్యటనలు చేస్తున్న జగన్ యాక్షన్ ప్లాన్ మార్చేస్తున్నారని అంటున్నారు. అయితే అధినేత ప్రణాళిక అమలు కాకుండా సొంత పార్టీ నేతల నుంచే బ్రేకులు పడుతున్నాయన్న టాక్ వినిపిస్తోంది. వైసీపీని గ్రౌండ్ లెవెల్ వరకూ పటిష్ఠం చేయాలని జగన్ భావిస్తున్నారట. బూత్ స్థాయి దాకా కమిటీలు వేయాల్సిన బాధ్యత అయితే పాటీ నేతల మీదే పెట్టారు.లీడర్లు మాత్రం నియోజకవర్గాలను వదిలేసి బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ లేకపోతే ఫారిన్‌కు చక్కర్లు కొడుతున్నారట. అయితే న్యూఇయర్ నుంచి గేర్ మార్చి స్పీడ్ పెంచాలని జగన్ ప్లాన్ చేస్తున్నారట. ఈ ఏడాది మధ్యలోనే జిల్లాల పర్యటన చేపడుతానంటూ ప్రకటించిన వైసీపీ అధినేత ఇప్పటివరకు జిల్లాల పర్యటనకు ప్లాన్ చేయలేదు.అయితే జనవరి తర్వాత ఆయన డిస్ట్రిక్ట్ టూర్లకు ప్రణాళిక రచిస్తున్నట్లు చెబుతున్నారు. ఆరు నెలల పాటు జగన్ జిల్లాల టూర్ సాగుతుందని అంటున్నారు. జిల్లాల పర్యటన తర్వాత 2026 జూలై 7, 8 తేదీల్లో వైసీపీ ప్లీనరీని నిర్వహించి..2027 జనవరి నుంచి జగన్ మహా పాదయాత్రకు శ్రీకారం చుడతారు అని అంటున్నారు.ఇక స్థానిక పోరు స్టార్ట్ అయ్యే లోపే జగన్ జిల్లాల టూర్‌కు ప్లాన్ చేస్తున్నారట. ఫిబ్రవరి నుంచి జగన్ జిల్లాల పర్యటనకు షెడ్యూల్ ప్రిపేర్ చేస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఇక మెడికల్ కాలేజీల పీపీపీ విధానంపై జగన్ పిలుపునిచ్చిన కోటి సంతకాల ఉద్యమం ఎంతవరకు వచ్చిందో క్లారిటీ లేదని వైసీపీ నేతలే చర్చించుకుంటున్నారు. తన హయాంలో మంజూరు చేసిన మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రైవేటు పరం చేస్తోందన్న ఆరోపణలతో జగన్ గత నెల 9న కోటి సంతకాల ఉద్యమాన్ని ప్రకటించారు.నర్సీపట్నం మెడికల్ కాలేజీ భవనాల పరిశీలనకు వెళ్లిన వైసీపీ అధినేత..అ క్కడే కోటి సంతకాల ఉద్యమంపై ప్రకటన చేశారు. అక్టోబరు 10 నుంచి నవంబర్ 25 వరకు వివిధ దశల ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. ఆందోళనల్లో చివరి రోజు అయిన నవంబర్ 25 రాష్ట్ర గవర్నర్ నజీర్‌ను కలిసి ప్రజల అభ్యంతరాలను తెలియజేస్తామని ప్రకటించారు.అయితే ముందుగా చెప్పిన ప్రకారం మెడికల్ కాలేజీలపై ఆందోళనలు చేసిన వైసీపీ..ఆ తర్వాత సైలెంట్ అయిపోయినట్లు విమర్శలు ఎదుర్కొంటోంది. జగన్ పిలుపుతో నియోజకవర్గ కేంద్రాల్లో కార్యకర్తలు ఆందోళనలు చేశారు. కానీ అధినేత మాత్రం ఎక్కడా, ఎప్పుడూ ఈ కార్యక్రమంలో పార్టిసిపేట్ చేయలేదంటున్నారు. ఇక చివరికి గవర్నర్‌కు కోటి సంతకాల పత్రాలు సమర్పించాల్సిన రోజున ఆ కార్యక్రమం జరగలేదు. కోటి సంతకాల ఉద్యమంపై వైసీపీ నుంచి ఎలాంటి ప్రకటన విడుదల కాకపోవడం చర్చనీయాంశంగా మారింది.వైసీపీ ముందుగా చెప్పిన షెడ్యూల్ ప్రకారం మంగళవారం గవర్నర్‌ను కలుస్తారని అంతా భావించారు. జగన్ ఆ విషయం మరచిపోయారో లేక ఇంకో రోజుకు వాయిదో వేశారో కానీ, ఆయన మంగళవారం పులివెందుల పర్యటనకు వెళ్లిపోయారు. ఇదే సమయంలో వైసీపీలో ఇతర నాయకులు ఎవరూ కూడా కోటి సంతకాల ఉద్యమంపై ఎలాంటి ప్రకటన చేయలేదు.అసలు కోటి సంతకాల కార్యక్రమం ఉందా లేక మరోసారి నిర్వహిస్తారా అనేది క్లారిటీ లేదు. మెడికల్ కాలేజీలపై వైసీపీ చేపట్టిన ఉద్యమంతో కూటమి ప్రభుత్వం ఇరకాటంలో పడటం ఖాయమన్న చర్చ జరిగినా..చివరికి ఆ కార్యక్రమాన్ని వైసీపీనే చివరిదాక తీసుకెళ్లలేకపోయిందన్న టాక్ నడుస్తోంది.

# లోకల్ బాడీ పోల్స్ రెడీ అవుతున్న పార్టీలు

బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666



ఈ గట్టున లోకల్ ఫైట్ పొలిటికల్ హీట్‌ను పెంచుతోంది. ఆ గట్టున స్థానిక సమరం ఊరిస్తోంది. తెలంగాణలో ఇప్పటికే వాయిదాల మీద వాయిదాలు పడ్డ లోకల్ బాడీ ఎన్నికలు..రెడీ టు ఫైట్‌గా మారాయి. ఇక ఏపీలోనూ స్థానిక ఎన్నికల న్యూస్ హాట్ టాపిక్ అవుతోంది. స్టేట్ ఈసీ రివ్యూస్ లోకల్ బాడీ పోల్స్‌పై అప్డేట్స్ కమింగ్ అప్ అన్నట్లుగా మార్చేస్తున్నాయ్. బిగ్ ఫైట్ అయిపోయి అప్పుడే 18 నెలలు అవుతోంది. నెక్స్ట్ జరగబోయే ఎన్నికలకు ఇప్పుడొచ్చే లోకల్ బాడీ పోల్సే కీలకం. అందుకే స్థానిక పోరుపై ఇప్పటి నుంచే ఏపీలో రాజకీయ వేడి రాజుకుంటోంది. లోకల్ బాడీస్ గడువు కూడా దగ్గర పడుతోంది. దీంతో స్థానిక ఎన్నికలు పెట్టేందుకు సర్కార్ సిద్ధమవుతోందట. న్యూఇయర్ స్టార్టింగ్‌లోనే పంచాయతీ ఎలక్షన్స్‌కు వెళ్లేందుకు సన్నాహాలు స్టార్ట్ అయ్యాయి. పంచాయతీల వారీగా ఓటర్ల జాబితాను రెడీ చేసుకుంటుంది రాష్ట్ర ఎన్నికల సంఘం.ఏపీలో ప్రస్తుత సర్పంచుల పదవీకాలం వచ్చే ఏడాది ఏప్రిల్‌లో ముగుస్తుంది. 2026 మార్చిలో..కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో కార్పొరేటర్లు, కౌన్సిలర్ల పదవీకాలం ముగియనుంది. ఐదేళ్ల పదవీకాలం ముగియడానికి మూడు నెలల ముందు ఎన్నికలు నిర్వహించే అవకాశం చట్టంలో ఉంది. దాంతో జనవరిలోనే ఎన్నికలకు వెళ్లే ఎలా బాగుంటుందని భావిస్తోందట కూటమి సర్కార్.అందుకు తగ్గట్లుగానే స్టేట్ ఎలక్షన్ కమిషన్ అరేంజ్‌మెంట్స్‌ను స్పీడప్ చేసింది. ఒకవేళ అప్పటిలోగా కులగణన పూర్తి కాకపోతే మార్చిలో టెన్త్ ఎగ్జామ్స్ అయిపోయాక మొదట పంచాయతీలకు..ఆ తర్వాత కొంత సమయం తీసుకుని మున్సిపాలిటీలు, ఆ వెంటనే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టాలని ప్లాన్ చేస్తున్నారట. దీంతో ఏపీ రాజకీయ వేడి రాజుకుంటోంది. గ్రామాల్లో ఎలక్షన్ హీట్ స్టార్ట్ అయింది.అధికార ధీమాతో టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు లోకల్ ఫైట్‌కు సై అంటున్నారు. విపక్ష వైసీపీలో మాత్రం డైలమాలో కనిపిస్తోంది. ఫ్యాన్ పార్టీ లీడర్లు ఎవరూ స్థానిక ఎన్నికలపై ఒక్క మాట కూడా మాట్లాడటం లేదు. అధికారంలో ఉన్నప్పుడు లోకల్ బాడీస్‌లో 99 శాతం స్థానాలను వైసీపీ కైవసం చేసుకుంది. అప్పట్లో అధికారం అండతో మెజార్టీ స్థానాల్లో ఏకగ్రీవం అయ్యేలా ఆ పార్టీ నేతలు చక్రం తిప్పారన్న చర్చ ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత వైసీపీలో లీడర్లు, కార్యకర్తలు నిరాశలో ఉన్నారు. గతంలో ఉన్నంత యాక్టీవ్‌గా కనిపించడం లేదు.గతంలో ఏకపక్ష విజయాలను సాధించిన వైసీపీ..ఇప్పుడు కనీసం పోటీ ఇచ్చే పరిస్థితి ఉందా? అన్న చర్చ జరుగుతోంది. ఇప్పటికీ ఆ పార్టీకి చాలా నియోజకవర్గాల్లో ఇంచార్జులు లేరు. ఒకవేళ నియోజకవర్గ సమన్వయకర్తలు ఉన్నా..పెద్దగా యాక్టీవ్‌గా పనిచేయడం లేదు. పైగా రాష్ట్రస్థాయిలో కూడా వైసీపీ స్థానిక ఎన్నికలపై ఎలాంటి ముందస్తు సన్నాహాలు మొదలుపెట్టినట్లు కనిపించడం లేదు. 2024లో అధికారంలోకి వచ్చిన కూటమికి..పవర్ కోల్పోయి విపక్షంలో ఉన్న వైసీపీకి స్థానిక సంస్థల ఎన్నికలు పెద్ద పరీక్షగా మారబోతున్నాయి.అయితే జనరల్ ఎలక్షన్స్‌లో ఓడి..జగన్ సొంత ఇలాకాలో రెండు జడ్పీటీసీ సీట్లను కోల్పోయిన వైసీపీ..లోకల్ పోరుపై ఎటూ తేల్చుకోలేకపోతోందన్న టాక్ వినిపిస్తోంది. ఒకవేళ పోటీ చేస్తే మాత్రం కూటమి ప్రభుత్వంపై ఉన్న ప్రజా వ్యతిరేకత కలిసి వస్తుందని లెక్కలు వేసుకుంటోందట ఫ్యాన్ పార్టీ. లోకల్ లీడర్లు మాత్రం పార్టీ అండగా ఉంటేనే తాము ఎన్నికల బరిలోకి దిగుతామని అంటున్నారట. పార్టీ భరోసా ఇవ్వాలంటే నియోజకవర్గ సమన్వయకర్తలు, జిల్లా అధ్యక్షులు యాక్టీవ్‌గా పనిచేస్తే స్థానిక నేతలకు ధైర్యం ఉంటుంది. కానీ వైసీపీలో చాలా చోట్ల ఇంచార్జులు, లీడర్లు చురుకుగా పనిచేయడం లేదు.లోకల్ బాడీ ఎన్నికలకు దృష్టిలో పెట్టుకునే నియోజకవర్గ ఇంచార్జ్‌ల మార్పులు చేర్పులు చేస్తున్నారట జగన్. ఇప్పటికే మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ సమన్వయకర్తలను పిలిచి క్లాస్ తీసుకున్న జగన్..యాక్టీవ్‌గా పని చేయకుంటే ఆల్టర్నేట్ చేసుకుంటానని తేల్చి చెప్పారు. స్థానిక ఎన్నికలకు దృష్టిలో పెట్టుకునే వైసీపీ అధినేత లీడర్లకు దిశానిర్దేశం చేసినట్లు టాక్ నడుస్తోంది.అధికారంలో ఉన్న కూటమి మాత్రం లోకల్ బాడీ ఎన్నికలకు వెళ్లేందుకు ఇదే సరైన టైమ్ అని లెక్కలు వేసుకుంటోందట. ప్రభుత్వంపై ప్రజల్లో పాజిటివ్ ఒపీనియన్ ఉంది. ఇంకా మూడేళ్లు ప్రభుత్వం ఉంటుంది. అధికారం కలిసి వస్తుందని..మెజార్టీ స్థానాలు గెలుచుకోవచ్చని స్కెచ్ వేస్తోందట. కూటమి పార్టీలు కూడా ఎవరికి వారుగా తమ బలం పెంచుకునేందుకు స్థానిక ఎన్నికలే సరైన ఫ్లాట్‌ఫామ్‌గా భావిస్తున్నాయట. వచ్చే ఎన్నికల నాటికి ఇంకా బలపడాలనుకుంటున్న బీజేపీ..జిల్లా కమిటీలను యాక్టీవ్ చేసి..తమకు క్యాడర్, లీడర్లు ఉన్న చోట్ల..టికెట్లు తీసుకొని గెలిచి తీరాలని ప్లాన్ చేస్తోందట.అటు జనసేన కూడా గోదావరి జిల్లాలతో పాటు..రాయలసీమ జిల్లాల్లో సీరియస్ కాన్సన్‌ట్రేషన్ చేస్తోందట. టీడీపీ ఓవరాల్‌గా రాష్ట్రంలో అన్ని జడ్పీ ఛైర్మన్ స్థానాలు, మున్సిపల్ పీఠాలు, మేయర్ పదవులు స్వాధీనం చేసుకునేందుకు పావులు కదుపుతోందట. ఏపీ స్థానిక సమరం షెడ్యూల్ ప్రకారమే జరుగుతుందా? ఒకవేళ లోకల్ బాడీ పోల్స్ వస్తే పార్టీల స్ట్రాటజీస్ ఎలా ఉండబోతున్నాయనేది చూడాలి.

## ముస్తాక్ అలీ ట్రోఫీలో మరో చెన్నై ప్లేయర్ సెంచరీ..

# ఒంటి చేత్తో ముంబైని గెలిపించాడు





**హైదరాబాద్ పెన్ పవర్:** సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో చెన్నై సూపర్ కింగ్స్ ప్లేయర్స్ సత్తా చాటుతున్నారు. ఇటీవలే ఉర్విల్ పటేల్ 31 బంతుల్లోనే సెంచరీ చేసి తుఫాన్ ఇన్నింగ్స్ ఆడిన సంగతి తెలిసిందే. తాజాగా మరో యువ ఆటగాడు 18 ఏళ్ళ ఆయుష్ మాత్రే శతకం బాది అదరహో అనిపించాడు. శుక్రవారం (నవంబర్ 28) లక్నోలోని ఎకానా క్రికెట్ స్టేడియంలో విదర్భతో జరిగిన మ్యాచ్ లో 53 బంతుల్లో అజేయంగా 110 పరుగులు చేసి ముంబై జట్టును ఒంటి చేత్తో గెలిపించాడు. మాత్రే ఇన్నింగ్స్ లో 8 ఫోర్లు, 8 సిక్సర్లు ఉండడం విశేషం. ముంబై జట్టులో స్టార్ ప్లేయర్స్ ఉన్నా ఈ యంగ్ టాలెంటెడ్ మాత్రం తన బ్యాటింగ్ తో ప్రధాన ఆకర్షణగా మారాడు. ఐపీఎల్ 2025 సీజన్ లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో ఆయుష్ మాత్రే చేరాడు. సీజన్ మధ్యలో కెప్టెన్ ఋతురాజ్ గైక్వాడ్ గాయపడడంతో మాత్రేను చెన్నై తీసుకుంది. తొలి సీజన లో ఈ ముంబై బ్యాటర్ అద్భుతంగా రాణించాడు. ఓపెనర్ గా ఆడిన ఈ చిచ్చర పిడుగు 7 ఐపీఎల్ మ్యాచ్ ల్లో 190 స్ట్రైక్ రేట్తో 240 పరుగులు చేయడం విశేషం. 2026 ఐపీఎల్ సీజన్ లో మాత్రేను చెన్నై రిటైన్ చేసుకుంది. చెన్నై మాత్రను భవిష్యత్ సూపర్ స్టార్ గా భావిస్తోంది. ఆసియా కప్ అండర్-19లో ఇండియాకు కెప్టెన్ గా ఎంపికైన కొన్ని గంటలకే మాత్రే తన బ్యాటింగ్ తో మోత మోగించాడు. ఈ మ్యాచ్ విషయానికి వస్తే మొదట బ్యాటిగ్ చేసిన విదర్భ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 192 పరుగులు చేసింది. ఓపెనర్లు అథర్వ తైడే (64), అమన్ మొఖడే

(61) హాఫ్ సెంచరీలతో రాణించారు. మిగిలిన వారు విఫలం కావడంతో విదర్భ రెండు వందల మార్క్ చేరుకోలేకపోయింది. లక్ష్య ఛేదనలో మాత్రే సెంచరీతో ముంబై 17.5 ఓవర్లలో అలవోకగా విజయం సాధించింది. అజింక్య రహానె (0), హార్దిక్ తమోర్ (1) త్వరగానే ఔటయ్యారు. ఈ దశలో మాత్రే సూర్యకుమార్ యాదవ్ (30 బంతుల్లో 35), శివం దూబే (19 బంతుల్లో 39లి) లతో కలిసి మ్యాచ్ ను ఫినిష్ చేశాడు.

# కోహ్లీ, రోహిత్ పై టీమిండియా బౌలింగ్ కోచ్ ఆసక్తికర వ్యాఖ్యలు



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా వెటరన్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ 2027 వన్డే ప్రపంచకప్‌లోనూ బరిలోకి దిగే అవకాశాలు ఉన్నాయని భారత బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ అభిప్రాయపడ్డాడు. కీలక టోర్నమెంట్లలో ఒత్తిడిని ఎదుర్కొని, ట్రోఫీలు గెలిచిన వారి అనుభవం జట్టుకు ఎంతో ముఖ్యమని నొక్కిచెప్పాడు. దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్ ప్రారంభానికి ముందు నిర్వహించిన మీడియా సమావేశంలో మోర్కెల్ ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.ఈ సందర్భంగా మోర్కెల్ మాట్లాడుతూ, "రోహిత్, కోహ్లీ కచ్చితంగా నాణ్యమైన ఆటగాళ్లు. వారు కఠోర సాధన చేయడానికి, ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టడానికి సిద్ధంగా ఉన్నంత వరకు జట్టులో కొనసాగవచ్చు. నేను ఎప్పుడూ అనుభవాన్నే నమ్ముతాను. అలాంటి అమూల్యమైన అనుభవం మరెక్కడా దొరకదు. వారు ఎన్నో ట్రోఫీలు గెలిచారు, పెద్ద టోర్నమెంట్లలో ఎలా ఆడాలో వారికి బాగా తెలుసు. కాబట్టి, మానసికంగా, శారీరకంగా వారు సిద్ధంగా ఉన్నారని భావిస్తే, తప్పకుండా ఆడవచ్చు. ప్రపంచకప్‌కు ఇంకా చాలా సమయం ఉంది" అని వివరించారు.వారిద్దరికీ బౌలింగ్ చేయడం ఎంత కష్టమో మోర్కెల్ తన సొంత అనుభవంతో పంచుకున్నారు. "నేను వారికి వ్యతిరేకంగా ఎన్నో మ్యాచ్‌లు ఆడాను. వారికి బౌలింగ్ చేసేటప్పుడు నాకు నిద్రలేని రాత్రులు గడిచాయి. ఒక బౌలర్‌గా వారిని ఎదుర్కోవడానికి ఎలాంటి సన్నద్ధత అవసరమో నాకు తెలుసు. కాబట్టి, వారిద్దరూ ప్రపంచకప్‌లో ఆడాలనే వాదనకు నా పూర్తి మద్దతు ఉంటుంది" అని ఆయన స్పష్టం చేశారు.ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో భారత్ ఓడినా, రోహిత్ శర్మ అద్భుతంగా రాణించి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా నిలిచాడు. విరాట్ కోహ్లీ కూడా చివరి మ్యాచ్‌లో అజేయంగా 74 పరుగులు చేసి ఫామ్‌లోకి వచ్చాడు. ప్రస్తుతం ఆదివారం రాంచీలో దక్షిణాఫ్రికాతో జరగనున్న మ్యాచ్‌లో ఈ ఇద్దరు ఆటగాళ్లు కీలక పాత్ర పోషించనున్నారు.ఇదే సమయంలో, దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్‌లో 2-0 తేడాతో ఓటమిపాలైనప్పటికీ, ఫార్మాట్ మారడం జట్టుకు కలిసొస్తుందని మోర్కెల్ ఆశాభావం వ్యక్తం చేశాడు. "గత రెండు వారాలు మాకు నిరాశ కలిగించాయి. కానీ ఇప్పుడు మేం దాని నుంచి బయటపడి, వైట్ బాల్ క్రికెట్‌పై పూర్తి శక్తిని కేంద్రీకరించాం. రోహిత్, విరాట్ వంటి సీనియర్ల రాకతో జట్టులో కొత్త ఉత్సాహం నెలకొంది" అని తెలిపాడు.అయితే, ఈ సిరీస్‌కు కొత్తగా కెప్టెన్‌గా నియమితులైన శుభ్‌మన్ గిల్ మెడ గాయంతో, వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ప్లీహ గాయం నుంచి ఇంకా కోలుకోకపోవడంతో దూరమయ్యారు. వారిద్దరూ ప్రస్తుతం వైద్య సిబ్బంది పర్యవేక్షణలో ఉన్నారని, వేగంగా కోలుకుంటున్నారని మోర్కెల్ తెలిపారు. గిల్, శ్రేయస్ ఇద్దరూ తమ సన్నద్ధతను ప్రారంభించారని, త్వరలోనే జట్టులోకి తిరిగి వస్తారని ఆశిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

# ఐపీఎల్ వేలానికి ముందు పృథ్వీ షా మెరుపులు.. 23 బంతుల్లోనే హాఫ్ సెంచరీ



**హైదరాబాద్ పెన్ పవర్:** గత కొంతకాలంగా ఫామ్ కోల్పోయి, జట్టులో చోటు కోసం ఇబ్బంది పడుతున్న యువ ఓపెనర్ పృథ్వీ షా మళ్లీ తన పాత దూకుడును ప్రదర్శించాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో భాగంగా ఇవాళ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో మహారాష్ట్ర కెప్టెన్‌గా బరిలోకి దిగి విధ్వంసక ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 36 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సర్లతో 66 పరుగులు చేసి, రాబోయే ఐపీఎల్ మినీ వేలానికి ముందు ఫ్రాంచైజీలకు బలమైన సంకేతాలు పంపాడు.

కోల్‌కతాలోని సాల్ట్ లేక్ క్యాంపస్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో హైదరాబాద్ నిర్దేశించిన 192 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన మహారాష్ట్రకు పృథ్వీ షా అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చాడు. కేవలం 23 బంతుల్లోనే అర్ధశతకం పూర్తి చేసి తన ఉద్దేశాన్ని చాటాడు. మరో ఓపెనర్ అర్షిన్ కులకర్ణితో కలిసి తొలి వికెట్‌కు 73 బంతుల్లోనే 117 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. రుతురాజ్ గైక్వాడ్ జాతీయ జట్టుకు ఎంపిక కావడంతో మహారాష్ట్రకు షా కెప్టెన్సీ వహిస్తున్నాడు.గత ఏడాది పేలవ ఫామ్, క్రమశిక్షణ సమస్యల కారణంగా పృథ్వీ షా ఐపీఎల్ కాంట్రాక్ట్ కోల్పోయిన విషయం తెలిసిందే. ఢిల్లీ క్యాపిటల్స్ విడుదల చేయడంతో వేలంలో ఏ జట్టూ అతడిని కొనుగోలు చేయలేదు. ముంబై జట్టులో అవకాశాలు లేకపోవడంతో ఈ సీజన్‌లో మహారాష్ట్రకు మారాడు. ఈ టోర్నీ ఆరంభ మ్యాచ్‌లో కేవలం 5 పరుగులకే ఔటైనప్పటికీ, కీలకమైన రెండో మ్యాచ్‌లో ఒత్తిడిని అధిగమించి కెప్టెన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు.డిసెంబర్ 15న అబుదాబిలో ఐపీఎల్ మినీ వేలం జరగనున్న నేపథ్యంలో పృథ్వీ షా ప్రదర్శన అతడికి మళ్లీ అవకాశాలు తెచ్చిపెట్టవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ ఫామ్‌ను కొనసాగిస్తే, అతడిని దక్కించుకోవడానికి ఫ్రాంచైజీలు పోటీపడే అవకాశం ఉంది.

**అనసూయ తన అందమైన చీర ఫోటోలతో పండుగ వైబ్స్‌ని తీసుకువస్తుంది**



# చీరలో శ్రీలీల గుబులు పుట్టించే ట్రీట్



తనదైన ప్రతిభతో ప్రజల హృదయాలలో ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్న శ్రీలీల పోటీలో ఎందరు ఉన్నా తన రేంజ్ వేరే లెవల్ అని ప్రతిసారీ నిరూపిస్తోంది. ఈ బ్యూటీ టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకూ కెరీర్ పరంగా దూసుకెళుతోంది. అన్ని పరిశ్రమల్లోని టాప్ హీరోల సరసన అవకాశాలు అందుకుంటోంది.ఓవైపు కెరీర్ పరంగా ఎంత బిజీగా ఉన్నా శ్రీలీల వరుస ఫోటోషూట్లతో అన్ లిమిటెడ్ ట్రీట్ ఇస్తోంది. 24 ఏళ్ల ఈ బ్యూటీ ఇప్పుడు చీరలో తన అందచందాలను ఎలివేట్ చేసిన తీరుకు కుర్రకారు సాహో అనేస్తున్నారు. ప్రస్తుతం ఈ యూనిక్ ఫోటోషూట్ ఇంటర్నెట్‌లో గుబులు పెంచుతోంది. డార్క్ గ్రీన్ కలర్ శారీలో బీచ్ పరిసరాలలో ప్రత్యేకంగా ఈ ఫోటోషూట్ ని ప్లాన్ చేయడం ఆసక్తిని కలిగిస్తోంది. సముద్రపు అంచున నల్లని మట్టి దిబ్బలపై సాహసోపేతంగా శ్రీలీల ఈ ఫోటోషూట్ లో పాల్గొంది. ఈ యూనిక్ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది.

ప్రస్తుతం బాలీవుడ్ లో ఆరంగేట్రమే కార్తీక్ ఆర్యన్ సరసన శ్రీలీల అవకాశం అందుకుంది. అనురాగ్ బసు దర్శకత్వం వహిస్తున్న రొమాంటిక్ మ్యూజికల్

డ్రామాకు %-%తు మేరీ జిందగీ హై%-% అనే అధికారిక టైటిల్‌ను ఫిక్స్ చేసారు. ఆషిఖి తరహాలో అద్భుతమైన మ్యూజికల్ డ్రామా నేపథ్యంలో ప్రేమకథతో ఈ చిత్రాన్ని రూపొందిస్తుండడం ఆసక్తికరం. మే 2026లో ఈ చిత్రం థియేటర్లలో విడుదల కానుంది. 2025 చివరి నాటికి టాకీ పూర్తవుతుంది. పోస్ట్-ప్రొడక్షన్ పాటల చిత్రీకరణ 2026 ప్రారంభంలో జరుగుతుంది. మే 2026 లో సినిమాని విడుదల చేస్తారు. మరోవైపు శ్రీలీల టాలీవుడ్ లోను పలు క్రేజీ ప్రాజెక్టులకు కమిట్ అయింది. మాస్ జాతర ఇప్పటికే చిత్రీకరణ పూర్తయింది. పరాశక్తి, ఉస్తాద్ భగత్ సింగ్ లాంటి భారీ చిత్రాలలోను ఈ బ్యూటీ నటించనుంది.

కెరీర్ లో మొదటిసారి పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సరసన %-%ఉస్తాద్ భగత్‌సింగ్%-%లో నటించే అవకాశం దక్కించుకుంది. ఈ క్రేజీ సినిమాలో తన పాత్ర చిత్రణ కోసం శ్రీలీల ఎంతో ఎగ్జయిటింగ్ గా వేచి చూస్తోంది. హరీష్ శంకర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో పవన్ పవర్ ఫుల్ పోలీసాఫీసర్ గా నటించనున్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Dno 6-5-25, medara bazar, 16 th ward, near Oid bus stand, Bapatla editor GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2233, editorpenpower@gmail.com